**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక :170 | ఆదివారం, జనవరి 19, 2025 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


# అమిత్ షాకు చంద్రబాబు విందు

**కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు స్వాగతం పలుకుతున్న సీఎం చంద్రబాబు**

**పాల్గొన్న పవన్ కళ్యాణ్, బండి సంజయ్ తదితరులు**

**రాజకీయ అంశాలపై చర్చించినట్లు కూటమి నేతలు వెల్లడి**

**నేడు ఎన్ఐడీఎం, ఎన్‌డీఆర్ఎఫ్ క్యాంపస్‌లకు ప్రారంభోత్సవం**

అమరావతి/విమానాశ్రయం: కేంద్ర హోం మంత్రి అమిత్ షా, సీఎం చంద్రబాబు శనివారం రాత్రి విందు సమావేశంలో పాల్గొన్నారు. వారు కొద్దిసేపు రాజకీయ అంశాలపై చర్చించినట్లు కూటమి నేతలు తెలిపారు. గన్నవరం మండలం కొండపావులూరులో ఏర్పాటు చేసిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐడీఎం), ఎన్‌డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ క్యాంపస్‌లను అమిత్‌షా ఆదివారం ప్రారంభించనున్నారు. ఇందుకోసం విజయవాడ వచ్చిన



# సబ్‌ప్లాన్ నిధులు పూర్తిగా ఖర్చు చేయండి



**సబ్‌ప్లాన్ సమీక్షలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**ఎస్సీ, ఎస్టీ రైతుల ఆదాయాలు పెంచాలి**

**పట్టణాల్లో ఎస్సీ, ఎస్టీలకు స్వయం ఉపాధి కల్పించాలి**

హైదరాబాద్: ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలులో భాగంగా ప్రభుత్వ శాఖలకు కేటాయించిన నిధులను నూరు శాతం ఖర్చు చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలుపై ఉన్నతాధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కేటగిరీలవారీగా సమీక్షించి పలు సూచనలు చేశారు. సబ్‌ప్లాన్ చట్టం ప్రకారం ప్రభుత్వ శాఖలకు కేటాయించిన నిధులు, చేసిన ఖర్చు వివరాలను ప్రతి నెలా వెల్లడించాలని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.



## మహా కుంభమేళా.. 'కొబ్బరి' ఆనంద హేల

**పూజల సందర్భంగా నదికి అర్పించే కురిడీ కొబ్బరి కాయలు**

**కురిడీ కాయను నదులకు అర్పించడం ఉత్తరాది సంప్రదాయం**

**రికార్డు స్థాయిలో పెరిగిన కురిడీ కొబ్బరి ధర**

**గండేరా రకం వెయ్యి కాయలు రూ.20 వేలు**


**ఇప్పటివరకూ ఇదే అతి ఎక్కువ ధర**

**2016లో రూ.18 వేలు**

2లో

## కూలదోయబోయి కూలబడ్డారు

**మోదీపై రాహుల్ ధ్వజం**



# డేటా సెంటర్లకు రాజధాని: సీఎం రేవంత్

**హైదరాబాద్‌లో ఎస్టీ టెలిమీడియా క్యాంపస్ ఏర్పాటు కానుండటమే ఉదాహరణ: సీఎం రేవంత్**

**సింగపూర్ పర్యటన రెండో రోజున పలు సంస్థలు,ప్రభుత్వ ప్రతినిధులతో రాష్ట్ర బృందం భేటీలు**



**రూ.3,500 కోట్లతో ఎస్టీ టెలిమీడియా 'గ్లోబల్ డేటా సెంటర్' ఏర్పాటుకు ఒప్పందం**

**ముచ్చర్ల సమీపంలోని మీర్‌ఖాన్‌పేటలో స్థాపనకు నిర్ణయం**

**సింగపూర్ వాణిజ్య మంత్రితోనూ సీఎం రేవంత్ బృందం భేటీ**

**వివిధ రంగాల్లో భాగస్వామ్యం కావాలని ఆహ్వానం**

**సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టులపై అధ్యయనం కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటుకు నిర్ణయం**

**రాష్ట్రంలో సెమీకండక్టర్ల రంగ పరిశ్రమల ఏర్పాటుకు ఎస్ఎస్ఐఏ ఆసక్తి**

**హైదరాబాద్ త్వరలోనే డేటా సెంటర్లకు రాజధానిగా అవతరిస్తుందని, సింగపూర్‌కు చెందిన ఎస్టీ టెలి మీడియా భారీ డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకురావడం దీనిని చాటి చెబుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లో మౌలిక సదుపాయాలు, ప్రపంచస్థాయి అనుకూలతలు ఉన్నాయని చెప్పారు.**

హైదరాబాద్: సింగపూర్ పర్యటనలో భాగంగా రెండో రోజు శనివారం సీఎం రేవంత్‌రెడ్డి, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం ఎస్టీ టెలి మీడియా కేంద్ర కార్యాలయాన్ని సందర్శించింది. ఆ కంపెనీ ప్రతినిధులతో చర్చించింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో రూ.3,500 కోట్ల పెట్టుబడితో 'గ్లోబల్ డేటా సెంటర్' ఏర్పాటుకు ఎస్టీ టెలి మీడియా ముందుకొచ్చింది. ముచ్చర్ల సమీపంలోని మీర్‌ఖాన్‌పేటలో ఏఐ ఆధారిత అత్యాధునిక డేటా సెంటర్ క్యాంపస్ స్థాపించేందుకు అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఒప్పంద పత్రాలపై రాష్ట్ర ప్రభుత్వం తరఫున పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, ఎస్టీటీ గ్రూప్ ప్రెసిడెంట్, సీఈఓ బ్రూనో లోపెజ్ సంతకాలు చేశారు. భారతదేశంలోని అతిపెద్ద డేటా సెంటర్లలో ఒకటిగా నిలిచే ఎస్టీటీ గ్లోబల్ డేటా సెంటర్ తెలంగాణలో ఏర్పాటు కానుండటం... ఇక్కడి మౌలిక సదుపాయాలు, ప్రపంచస్థాయి అనుకూలతలను చాటి చెప్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు.



## కూలదోయబోయి కూలబడ్డారు

(మొదటి పేజీ తరువాయి)

పట్నా: వరుసగా రెండు సార్లు లోక్‌సభ ఎన్నికల్లో గెలిచామన్న విజయగర్వంతో రాజ్యాంగాన్నే కూలదోసే సాహసంచేసి, మూడోసారి మెజార్టీ తగ్గడంతో మళ్లీ రాజ్యాంగం వద్ద ప్రధాని మోదీ ప్రణమిల్లారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. శనివారం పట్నాలోని చరిత్రాత్మక సదాఖత్ ఆశ్రమం వద్ద గాందీజీ విగ్రహం వద్ద నివాళులర్పించాక పార్టీ కార్యకర్తలతో 'కార్యకర్తా సమ్మేళన్'తర్వాత 'సంవిధాన్ సురక్షా సమ్మేళన్'సభల్లో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. రాజ్యాంగ ప్రతిని చేతబట్టుకుని ప్రసంగించారు. "మూడో సా రి కూడా మెజారిటీతో గెలిచి పార్లమెంట్‌లో అడుగుపెట్టి ఉంటే ఈ రాజ్యాంగాన్ని కూలదోసేవారు. కానీ విపక్షాలు ఐక్యంగా పోరాడటంతో ఆయన కల లు కలగానే మిగిలిపోయాయి. 400పార్ నినాదాన్ని ఓటర్లు దారుణంగా తిరస్కరించడంతో మెజారిటీ తగ్గిపోయి మోదీ మళ్లీ రాజ్యాంగం వద్ద సాగిలపడ్డారు"అని రాహుల్ అన్నారు. దీంతో అక్కడున్నవాళ్లంతా గొల్లున నవ్వారు. 543 సీట్లున్న లోక్‌సభలో 400కుపైగా సీట్లొస్తే రాజ్యాంగాన్నే మార్చేస్తామని పలువురు బీజేపీ నేతలు చేసిన ప్రకటనలు ఎన్‌డీఏ కూటమి భారీ విజయశాతాన్ని తగ్గించేసిన సంగతి తెల్సిందే. "బుద్ధుడు, అంబేద్కర్, నారాయణ గురు, మహాత్మా ఫూలేవంటి ఎందరో ప్రముఖుల ప్రగతిశీల భావనల నుంచే రాజ్యాంగం ఆవిర్భవించింది"అని రాహుల్ అన్నారు.

## 1.65 కోట్ల ఎకరాల్లో డ్రోన్ల సర్వే పూర్తి

దాదాపు రూ.132 లక్షల కోట్ల విలువైన భూసంబంధ వివాదాలను ఐదేళ్లలో పరిష్కరించింది. భూసర్వేను పూర్తిచేసుకున్న చోట 65 లక్షల మందికి శాశ్వత భూయాజమాన్య ధ్రువీకరణ (స్వమిత్వ) కార్డులను శనివారం ప్రధాని మోదీ పంపిణీ చేశారు. అనంతరం కొందరు లబ్ధిదారులతో వీడియోకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. పల్లె సీమల్లో ఆర్థిక జీవనం మెరుగుపడటానికీ, పేదరికం నుంచి బయటపడటానికి లబ్ధిదారులకు స్వమిత్వ కార్డులు ఉపకరిస్తాయని ఆయన తెలిపారు. సరైన లీగల్ పత్రాలతో సొంత ఆస్తిపై హక్కును కలిగి ఉండటం పేదరిక నిర్మూలనలో చాలా ముఖ్యమైన అంశంగా ఐక్యరాజ్యసమితి కూడా గుర్తించిందని తెలిపారు.గ్రామాల్లో ఉండే ఆస్తి డెడ్ కాపిటల్ అని, దానిని ఎవరూ దేనికోసమూ ఉపయోగించుకోలేరని, ప్రజల ఆదాయ స్థాయిని అది పెంచలేదని ఓ ప్రముఖ ఆర్థిక వేత్త అన్నారని, అది తప్పు అని నిరూపించాల్సిన సమయం వచ్చిందన్నారు. లక్షల కోట్ల విలువైన ఆస్తులను కలిగిఉన్నా, వాటిని ధ్రువీకరించే సరైన పత్రాలు లేకపోవడం గ్రామసీమలు ఎదుర్కొంటున్న పెద్ద సవాల్ అనీ, దానివల్ల రుణం ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు రావడం లేదన్నారు. స్వమిత్వ కార్డులను ఉపయోగించి బ్యాంకు నుంచి రుణం తీసుకోవచ్చునని, ఆ డబ్బులతో కొత్తగా వ్యాపారాలు మొదలుపెట్టవచ్చునని మోదీ సూచించారు. కాగా, ఇవే వివరాలతో కేంద్ర పంచాయతీరాజ్ విభాగం ఒక ప్రకటన విడుదల చేసింది. స్వమిత్వ పథకం కింద ఇప్పటివరకు 3.17 లక్షల గ్రామాల (92శాతం) పరిధిలో సర్వే పనులు పూర్తిచేశామని పేర్కొంది. మొత్తం 3.44 లక్షల గ్రామాలను ఈ పథకంలోకి తీసుకురావాలనే లక్ష్యాన్ని 2026నాటికి చేరుకుంటామని పేర్కొంది. పది రాష్ట్రాల పరిధిలో కార్డుల పంపిణీ జరిగినట్టు వివరించింది. కాగా, స్వమిత్వ కార్యక్రమాన్ని కేంద్రప్రభుత్వం 2020 ఏప్రిల్‌లో ప్రారంభించింది.


## పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి



పరిశుభ్రంగా ఉంచుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని పవన్ కల్యాణ్ తెలిపారు. నంబూరులో శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. పారిశుద్ధ్య వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. కంపోస్ట్ యంత్రాలను పవన్ కల్యాణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... పరిశుభ్రత కల్చర్ అవ్వాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని చెప్పారు. చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకూడదని అన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించవచ్చు అని పవన్ కల్యాణ్ తెలిపారు. పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ తెలిసి వచ్చిందన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరి వల్లో అయ్యేది కాదన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని చెప్పారు. పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలని చంద్రబాబు ఆకాంక్షించారని అన్నారు. వెంటనే అద్భుతాలు ఆశించలేమని.. కానీ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పవన్ కల్యాణ్ తెలిపారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో మొక్కలు నాటారు. పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ తెలిసి వచ్చింది. పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరి వల్లో అయ్యేది కాదు.. అందరూ బాధ్యత తీసుకోవాలి. పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలని చంద్రబాబు ఆకాంక్ష. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది తేలికైన విషయం కాదు. వెంటనే అద్భుతాలు ఆశించలేం కానీ.. ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చు' అని పవన్ అన్నారు.

# అమిత్ షాకు చంద్రబాబు విందు

(మొదటి పేజీ తరువాయి)



ఆయనకు సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో విందు ఏర్పాటు చేశారు. అమిత్‌షా శనివారం రాత్రి 8.20 గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా చంద్రబాబు నివాసానికి వెళ్లారు. అక్కడ ఆయనకు చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వాగతం పలికారు. విందు అనంతరం అమిత్ షాతో వారిద్దరూ సమావేశముయ్యారు. ఈ విందు సమావేశంలో కేంద్ర మంత్రులు బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాసువర్మ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, రాష్ట్ర మంత్రులు సత్యకుమార్, నారా లోకేశ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అమిత్ షా విజయవాడలోని ఓ హోటల్‌లో బస చేశారు.

**విమానాశ్రయంలో అమిత్‌షాకు ఘనస్వాగతం**

కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా శనివారం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం (గన్నవరం)లో రాష్ట్ర నేతలు ఘన స్వాగతం పలికారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, కె. అచ్చన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, నారా లోకేశ్, కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, డోలా బాల వీరాంజనేయులు స్వామి, నాదెండ్ల మనోహర్, వాసంశెట్టి సుభాష్, ఎంపీలు వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్, సీఎం రమేష్, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎన్డీఆర్ఎఫ్ డీజీ పీయూష్ ఆనంద్, ఐజీ నరేంద్రసింగ్, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

# డేటా సెంటర్లకు రాజధాని: సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఆధారిత రంగాల్లో వస్తున్న మార్పుల్లో హైదరాబాద్ కీలకపాత్ర పోషిస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. ఇక తెలంగాణలో మౌలిక వసతులు, ప్రభుత్వ ప్రగతిశీల విధానాలు ఆవిష్కరణలను ప్రోత్సహించేలా ఉన్నాయని ఎస్టీ టెలిమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ ప్రెసిడెంట్, సీఈవో బ్రూనో లోపెజ్ ప్రశంసించారు.

**భారీగా విస్తరణ దిశగా..**

ఇప్పటికే హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో డేటా సెంటర్‌ను నిర్వహిస్తున్న ఎస్టీ టెలీమీడియా కొత్త క్యాంపస్ ఏర్పాటుతో తమ కార్యకలాపాలను విస్తరించనుంది. వంద మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటయ్యే కొత్త క్యాంపస్ సామర్థ్యాన్ని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పెంచనుంది. వచ్చే పదేళ్లలో భారత్‌లో తమ డేటా సెంటర్లను ఒక గిగావాట్ సామర్థ్యానికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తంగా వచ్చే పదేళ్లలో ఎస్టీ టెలీమీడియా సుమారు 3.2 బిలియన్ డాలర్లను (సుమారు రూ.27 వేల కోట్లు) పెట్టుబడిగా పెడుతుందని అంచనా వేస్తున్నారు. సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హెయిన్‌తో సీఎం నేతృత్వంలోని ప్రతినిధి బృందం శనివారం భేటీ అయింది. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సింగపూర్ ప్రభుత్వంతో భాగస్వామ్యానికి ఉన్న అవకాశాలపై చర్చించారు. నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, క్రీడలు, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాల్లో.. తెలంగాణ, సింగపూర్ ప్రభుత్వాలు కలసి పనిచేసేందుకు ఉన్న అనుకూలతలను సీఎం రేవంత్ వివరించారు. తెలంగాణలో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు. దీనిపై సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హెయిన్ స్పందిస్తూ.. వివిధ రంగాల్లో తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యంపై అందిన ఆహ్వానాన్ని పరిశీలిస్తామని, తెలంగాణకు తగిన సహకారం అందిస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు, నీటి వనరుల నిర్వహణ, సుస్థిరాభివృద్ధి ప్రణాళికలపై ఆసక్తి చూపడంతోపాటు పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలసి పనిచేసేందుకు అంగీకరించారు. ఈ సందర్భంగా ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాల ఏర్పాటు, వివిధ రంగాల్లో సింగపూర్ అనుభవాలను పంచుకోవడంపై చర్చించారు.

సింగపూర్ పర్యటనలో భాగంగా శనివారం సింగపూర్ సెమీకండక్టర్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ (ఎస్ఎస్ఐఏ)తో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. తెలంగాణలో సెమీకండక్టర్ల రంగంలో పెట్టుబడికి అనుకూల వాతావరణం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక వాతావరణం, ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే పెట్టుబడిదారులకు అందించే సహకారం, ప్రోత్సాహకాలు, ఇతర అనుకూలతలను వివరించారు. ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ కీలక కేంద్రంగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానంపై సానుకూలంగా స్పందించిన ఎస్ఎస్ఐఏ ప్రతినిధులు... సెమీకండక్టర్ల రంగంలో పెట్టుబడులపై ఆసక్తి చూపారు. ఈ ఏడాది చివరిలో తమ ప్రతినిధుల బృందం హైదరాబాద్‌ను సందర్శిస్తుందని ప్రకటించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్ఎస్ఐఏ ఛైర్మన్ బ్రియాన్ టాన్, వైస్ ఛైర్మన్ టాన్ యూ కాంగ్, సెక్రటరీ సీఎస్ చుహ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో పెట్టుబడికి ఉన్న అవకాశాలు, ఆధునిక మౌలిక వసతులు, విధానాలు సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆకర్షించాయని ఈ భేటీ అనంతరం ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## సబ్‌ప్లాన్ నిధులు పూర్తిగా ఖర్చు చేయండి

(మొదటి పేజీ తరువాయి)



సబ్‌ప్లాన్‌కు సంబంధించిన పూర్తి వివరాలతో ఈ నెల 23న నిర్వహించబోయే సమావేశానికి హాజరు కావాలని శాఖాధిపతులను ఆదేశించారు. బడ్జెటేతర నిధుల వ్యయంలోనూ సబ్‌ప్లాన్ చట్టం ప్రకారం జనాభా దామాషాలో నిధుల ఖర్చు జరిగిందా? లేదా? అనే సంపూర్ణ సమాచారం అందించాలని సూచించారు. సబ్‌ప్లాన్ అమలుకు సంబంధించి గత ఎనిమిదేళ్లలో క్షేత్రస్థాయిలో వివిధ శాఖల్లో అధ్యయనం చేసి సెస్ రూపొందించిన నివేదికపై ఈ సమావేశంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అటవీ భూముల్లో వ్యవసాయ మోటార్లకు సోలార్ విద్యుత్తు వినియోగించాలని భట్టి విక్రమార్క సూచించారు. ఆయా భూముల్లో వెదురు, అవకాడో, పామాయిల్ వంటి వాణిజ్య పంటలతోపాటు అంతర పంటల సాగు ప్రాజెక్టులు డిజైన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పంటలతో ఆదివాసీ, గిరిజన రైతులకు ఆదాయాలు పెరుగుతాయని పేర్కొన్నారు. మూసీ పునర్జీవనం పథకంలో నిర్వాసితులవుతున్న ఎస్సీ, ఎస్టీ మహిళలను స్వయం సహాయక సంఘ సభ్యులుగా చేర్పించి, వారికి వడ్డీ లేని రుణాలు అందించాలని సూచించారు. స్వయం ఉపాధి కింద పట్టణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలకు రవాణా వాహనాలు, క్లీనింగ్ యంత్రాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సీనియర్ ఐఏఎస్ అధికారులు వికాస్ రాజ్, దాన కిషోర్, ఎన్.శ్రీధర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంభమేళా.. 'కొబ్బరి' ఆనంద హేల

(మొదటి పేజీ తరువాయి)

అమలాపురం: ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ప్రజలు తరలివస్తున్న మహా కుంభమేళా గోదావరి జిల్లాల్లోని కొబ్బరి మార్కెట్‌కు పెద్ద వరమే అయింది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కేంద్రంగా జరుగుతున్న ఈ మహా కుంభమేళాకు వస్తున్న భక్తులు నదీ మాతకు అర్పించేందుకు కురిడీ కొబ్బరిని విరివిగా వినియోగిస్తుండడయితో దీనికి డిమాండ్ పెరిగి ధర రికార్డు స్థాయిలో పెరిగింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో ఉత్పత్తయ్యే కురిడీ కొబ్బరి ఉత్తరాది రాష్ట్రాలకూ ఎగుమతి అవుతుంది. మహా కుంభమేళా కారణంగా ఎగుముతులు విపరీతంగా పెరిగాయి. దీంతో ఇప్పటివరకు అంతంతమాత్రంగా ఉన్న ఈ కురిడీ రకం ధర అనూహ్యంగా పెరిగింది. కొబ్బరి మార్కెట్‌కు కేరాఫ్ అడ్రస్ అయిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అంబాజీపేట కొబ్బరి మార్కెట్‌లో కురిడీ కొబ్బరి వెయ్యి కాయల ధర రూ.17 వేల నుంచి రూ.20 వేల వరకూ ఉంది. పాతకాయలో గండేరా రకం వెయ్యి కాయల ధర రూ.20 వేలు వరకు పలుకుతోంది. దీనిలో గటగట రకం రూ.17,500 వరకూ ఉండగా, కొత్త కాయలో గండేరా రకం రూ.19 వేలు, గటగటా రకం రూ.16 వేలుగా ఉంది. కురిడీ కొబ్బరి మార్కెట్ చరిత్రలో గండేరా రకం వెయ్యి కాయలకు రూ.20 వేల ధర పలకడం ఇదే తొలిసారి. 2016లో వచ్చిన రూ.18 వేలు మాత్రమే ఇప్పటి వరకూ గరిష్ట ధరగా ఉంది. ఈ రికార్డుకు ఇప్పుడు బ్రేక్ పడింది.ఉత్తరాది రాష్ట్రాల్లో నదీమ తల్లికి భక్తులు నేరుగా కొబ్బరి కాయలు అర్పిస్తూ ఉంటారు. ఇప్పుడు మహాకుంభమేళా కారణంగా కురిడీ కొబ్బరికి డిమాండ్ పెరిగింది. దీనికితోడు కురిడీ కొబ్బరి అధికంగా తయారయ్యే తమిళనాడు, కేరళలో సైతం దీని లభ్యత తగ్గింది. ఈ రెండు కారణాలతో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి కురిడీ ఎగుమతి పెరిగింది. రోజుకు రూ.8 లక్షలు విలువ చేసే కురిడీ కొబ్బరి 20కి పైగా లారీల్లో ఎగుమతి అవుతోందని అంచనా. సాధారణ రోజుల్లో జరిగే ఎగుమతులకు కుంభమేళా ఎగుమతులు కూడా తోడవడం కురిడీ ధర పెరుగుదలకు కారణమైందని మార్కెట్‌వర్గాలు చెబుతున్నాయి.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ: కిషన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గత పదకొండేళ్లుగా రాష్ట్రంలోని గ్రామపంచాయతీలకు కేంద్రం నేరుగా నిధులు విడుదల చేసిందని, ఈ దృష్ట్యా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు బీజేపీకి మాత్రమే ఉందని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో ఏ పార్టీతోనూ తమకు పొత్తు ఉండదని ఆయన స్పష్టం చేశారు. స్థానికంగా ఉండే కులసంఘాలు, ఇతర సంస్థలతో కలసి పనిచేస్తామన్నారు. శనివారం కిషన్‌రెడ్డి మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ స్థానిక సంస్థలకు నిధులివ్వకుండా నిర్లక్ష్యం చేసిన విషయాన్ని ప్రజలకు వివరిస్తామని చెప్పారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా కిషన్‌రెడ్డిని నియమించే అవకాశముందని వస్తున్న వార్తలపై స్పందించాలని విలేకరులు కోరినపుడు.. కేంద్ర మంత్రిగా ప్రజలకు, తన శాఖలో పనిచేస్తున్న వారికి సేవ చేయాలని అనుకుంటున్నానని ఆయన బదులిచ్చారు. తన బొగ్గు, గనుల శాఖ పరిధిలో 6 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారని, వారికి రూ.కోటి బీమా పథకాన్ని త్వరలోనే ప్రకటిస్తామని ఆయన చెప్పారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా ఎవరిని నియమించే అవకాశం ఉందనే ప్రశ్నకు కిషన్‌రెడ్డి బదులిస్తూ.. 'బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా అయ్యే వారికి ఆరెస్సెస్ బ్యాక్ గ్రౌండ్ ఉండాలని నిబంధన లేదు. బీజేపీ అధ్యక్ష పదవికి రెండు సార్లు క్రియాశీల సభ్యుడు అయి ఉండాలి. అయితే ఈటల రాజేందర్ ఎమ్మెల్యే, ఎంపీగా గెలిచారు. ఆ నిబంధన ఆయనకు వర్తించదు. బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్‌ను నేతల ఏకాభిప్రాయంతో ఎంపిక చేస్తారు. నామినేషన్ పద్ధతిలో వారం తర్వాత కొత్త అధ్యక్షుడిని ప్రకటిస్తారు'అని తెలిపారు. మూడు ఎమ్మెల్సీ సీట్లకు జరగనున్న ఎన్నికల్లో అన్నింటిలోనూ గెలుస్తామనే నమ్మకం తమకుందన్నారు. 'రాష్ట్రంలో పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయంటున్నారు కదా'అన్న ప్రశ్నకు.. ఎన్నికలు ఉంటాయంటున్న కేటీఆర్, సుప్రీంకోర్టు జడ్జి కూడా అయినట్టు ఉన్నారని ఎద్దేవా చేశారు. సినీహీరో చిరంజీవి బీజేపీలో చేరతారా? అన్న ప్రశ్నకు.. 'నా ఆహ్వానం మేరకు ఇటీవల ఆయన ఢిల్లీకి వచ్చారు, అనేక మంది సినీ ప్రముఖులకు బీజేపీతో స్నేహ సంబంధాలు ఉన్నాయి. కొందరు పార్టీలో చేరారు. మంత్రులు అయ్యారు. కొందరు పార్టీకి ప్రచారం చేశారు. ఇకపై ఏవైనా ఫంక్షన్లకు నేను పిలిస్తే వస్తారంటే నాగార్జున, వెంకటేశ్, ఇతర హీరోలను కూడా పిలుస్తాను'అని కిషన్‌రెడ్డి బదులిచ్చారు. 'బీజేపీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు, ఉచితాల (ఫ్రీ బీస్)కు వ్యతిరేకం కాదు. ఉచితాలు వద్దు అని బీజేపీ ఎక్కడా చెప్పలేదు. రాష్ట్ర ఆదాయ వనరులు చూసుకొని హామీలివ్వాలి'అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.







## పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.18,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కుటుంబాలైన ఓరుగంటి నరసింహ గౌడ్,కోట ఎల్లయ్య మరియు షేక్ మున్నాబీ పరమార్శించి,ప్రతి కుటుంబానికి 5,000/-వేలు రూపాయల చొప్పున 15వేలు ఆర్థిక సహాయం అందించిన సామాజికవేత్త,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.ర్యాకల శ్రీనివాస్ భవిష్యత్తులో వారి కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు.వారితో పాటు నాయకులు ఓరుగంటి రమేష్ గౌడ్,గంజి సందీప్,పండుగ కిరణ్,బొమ్మారపు బాల్ రాజు,షేక్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్వబ్రాహ్మణ వేద విద్వన్మహాసభ పంచదాయుల ఆత్మీయ సమ్మేళన ఈ నెల 25న విజయవంతం చేయండి

తొర్రూర్ డివిజన్ జన సముద్రం న్యూస్ జనవరి - 18

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ%శీ% పూజారులు బ్రహ్మశ్రీ ఇటికేల విశ్వ ప్రకాష్ శర్మ, బ్రహ్మశ్రీ రామగిరి విక్రమ్ శర్మ లు సంయుక్తంగా మాట్లాడుతూ..విశ్వబ్రాహ్మణ వేద విద్వన్మహాసభ పంచదాయుల ఆత్మీయ సమ్మేళన%శీ% ఈనెల 25వ తేదీన పట్టణ కేంద్రంలోని స్థానిక అన్నారం రోడ్డుకు వెళ్లే మార్గంలో ఉన్నటువంటి తిరుమల ఫంక్షన్ హాల్లో ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభించడం జరుగుతుందని తెలుపుతూ..ఈ సభ నిర్వహించుటకు తొర్రూర్ మండల విశ్వబ్రాహ్మణ సంఘం వారు కార్యనిర్వహణలో పాల్గొంటున్నారనీ పేర్కొంటూ ఈ కార్యక్రమానికి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్,రాష్ట్రాల నుంచి పీఠాధిపతులు,అష్టవదాని,వేద పండితులు విచ్చేస్తున్నారు. కావున విశ్వబ్రాహ్మణులందరూ పాల్గొని ఈసభను విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో బ్రహ్మశ్రీ దాసరోజు రాజేంద్రప్రసాద్ ఆచార్యులు, హృతిక్ శర్మ,రాగి ఈశ్వర్ ప్రసాద్ ఆచార్యులు, సుద్దాల శరత్ శర్మ,పబ్బోజు ప్రవీణ్ శర్మ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణి





జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జనవరి 18 మెదక్ జిల్లా:

చిన్న శంకరం పేట మండలం గజగట్లపల్లి గ్రామానికి చెందిన బండారు అంజయ్య బండారు కిషన్ అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరు అయింది. గురువారం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లేష్ నాయకులు ప్రవీణ్ రాఘవులు, లక్ష్మణ్, వెంకటయ్య,శివకుమార్, విలువైన చెక్కును వలకి అందించారు.






## ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి

దామరచర్ల మండలం.జనవరి 18.(జనసముద్రం న్యూస్): మండలంలోని పుట్టలగడ్డ గ్రామపంచాయతీలో తాజా మాజీ సర్పంచ్ రూపావత్ భాష్య నాయక్ మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ధీరావత్ మాన్య నాయక్,తాజా మాజీ 1వ వార్డు మెంబర్ రూపావత్ శ్రీరామ్ నాయక్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు, వారి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి గ్రామ ప్రజలకు అరటి పండ్లను పంపిణీ చేశారు,అనంతరం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ అంటే తెలుగు వారి ఆత్మ గౌరవం అని నటనలో ప్రజాక్షేత్రంలో వారి సేవలు పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపాయని వారి జీవితం ఎంతోమందికి ఆదర్శం అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో రూపావత్ హరిచంద్ర,రాములు,జబ్బర్లాల్,బాలు,దేవ్ సింగ్,మాద్రు, బంగారు,బాల,మంగ్లా,భాష,మేష,చందు,మనీ మరియు అభిమానులు పాల్గొన్నారు.

# మహానేత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ గారికి భారతరత్న ఇచ్చి సత్కరించండి.

### కేంద్ర ప్రభుత్వానికి ఎన్టీఆర్ అభిమాన సంఘం విజ్ఞప్తి.





జన సముద్రంజనవరి18 జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.పేద ప్రజల పెన్నిధిబడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సంక్షేమ పథకాల సృష్టికర్త తెలుగు ప్రజల ఆత్మగౌరవపరిరక్షణా స్ఫూర్తిప్రదాత కోట్లాదిమందితెలుగు ప్రజల అభిమాన నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు గారి 29వ వర్ధంతి సందర్భంగా భద్రాచలంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమహానేతకు ప్రజలు ఎన్టీఆర్ అభిమానులు ఘన నివాళులు సమర్పించారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ ప్రసంగిస్తూ భారత రాజకీయాలలో విప్ల వత్మక మార్పులకు శ్రీకారం చుట్టి బడుగు బలహీన వర్గ ప్రజలకు చట్టసభలలో, కేంద్ర, రాష్ట్ర మంత్రివర్గాలలో అధిక ప్రాధాన్యం లభించేందుకు విశేషంగా కృషి చేసిన మహానేత స్వర్గీయ ఎన్టీఆర్ మన దేశానికి చేసిన సేవలు కలకాలం ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచి పోతాయని తెలిపారు, రాజకీయాలు కేవలం కొద్ది మంది పెత్తందార్ల చేతిలో ఉంటూ సామాన్యులు చట్టసభలకు పోటీ చేయలేని పరిస్థితులు నెల కొనిఉన్న సమయంలో తెలుగుదేశం పార్టీ స్థాపించి ఆర్థికంగా వెనుకబడిన అన్ని వర్గాలకు చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించే విధంగా కృషి చేసిన నిజమైన ప్రజానేత స్వర్గీయ ఎన్టీ రామారావు గారికి దశాబ్దాలకు పూర్వమే (భారత ప్రధాని వాజ్పాయ్ గారి హయాంలో) భారతరత్న సత్కారం లభించి ఉండాల్సిందని కోట్లాదిమంది ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేశారని, మహానేత స్వర్గీయ ఎన్టీ రామారావు గారి శతజయంతి ఉత్సవాల సందర్భం, కేంద్రంలోఉమ్మడి ఎన్డీఏ ప్రభుత్వం లో ఏపీ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబుప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ సమయంలోఅయినా భారత అత్యున్నత గౌరవపురస్కారమైన.. భారతరత్న.. స్వర్గీయ ఎన్టీ రామారావు గారికి ఇచ్చి కేంద్ర ప్రభుత్వం సత్కరించాలని10 కోట్లమందికి పైగా తెలుగువారు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారని, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు రామావజ్జల. రవికుమార్ ప్రచార కార్యదర్శి రామాచార్యులు తెలియజేశారు. అమరజీవి స్వర్గీయ ఎన్టీఆర్అమర్ హై అమర్ హై అంటూ అభిమానులు స్వర్గీయ ఎన్టీఆర్ కు జోహార్లు పలికారు.

# ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా అరెస్టులు చేయడం సరికాదు

### సిపిఎం మండల కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్.




దామరచర్ల మండలం.జనవరి 18.(జనసముద్రం న్యూస్):

మండల పరిధిలోని గణేష్ పాడు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీని ఆదాని గ్రూప్ సంస్థ వారు తీసుకొని వాటి యొక్క ఉత్పత్తి సామర్థ్యం పెంపు కోసం పర్యావరణం కొరకు జరిగే ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా మండల సిపిఎం పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం సరికాదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్ అన్నారు,ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పెన్నా సిమెంట్స్ యాజమాన్యం చెప్పిన మాటలు నీటి మూటలై కృష్ణానదిలో తేలుతూ ఉన్నాయని అప్పుడు వారు చెప్పినట్టు ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగాలు అభివృద్ధి పర్యావరణం సామాజిక కార్యక్రమాలు సంబంధించినటువంటి విషయంలో సవతి తల్లి ప్రేమగా మాత్రమే చూపించారని నిజమైన అభివృద్ధి ఎక్కడ కనబడలేదని ఈ ప్రాంత ప్రజలకు అనేక రకాల మాయమాటలు చెప్పి ఏ గ్రామాలలో కూడా గ్రామసభలు గ్రామ ఎవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించకుండా ప్రజాభిషేకరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ఇదంతా చూస్తా ఉంటే ఆదాని గ్రూపు వారు మేడిపండు ఏ రకంగా అయితే ఉంటుందో ఆ రకంగా ఈ ఆదాని గ్రూప్స్ యాజమాన్యం యొక్క ధోరణి కనబడుతుందని అన్నారు,ప్రజాభిప్రాయ సేకరణ అయిపోయిన తర్వాత ఆదాని గ్రూప్స్ వారు ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి ఉద్యోగాల విషయంలో సామాజిక కార్యక్రమాల విషయంలో సంప్రదించే విషయంలో వెళ్లే క్రమంలో ఇప్పుడున్న యాజమాన్యం వారు పరిశ్రమ గేటు వద్దకు కూడా రానివ్వని పరిస్థితులు కనబడతాయి కావున ఈ ప్రాంత ప్రజలు అర్థం చేసుకొని ఆ యాజమాన్యానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయ సేకరణ కొనసాగించాలని వారు కోరారు,అదే విధంగా ఇప్పుడు ప్రస్తుతానికి పనిచేస్తున్న స్థానిక ఉద్యోగస్తులను మరొక ప్రాంతానికి మార్చాలని పరిశ్రమ వారు ఆలోచన చేస్తున్నారని ఆ రకంగా జరిగితే పరిశ్రమ గేటు వద్ద ఎలాంటి పోరాటాల కైనా సిద్ధపడతామని అన్నారు.వారి వెంట భైరం దయానంద్,ఎర్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉండి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలి

### -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా







యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.18,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి స్థానిక సుందరయ్య భవన్ లో సిపిఎం భువనగిరి మండల కార్యదర్శివర్గ సమావేశం మండల కార్యదర్శి వర్గసభ్యులు ఏదునూరి మల్లేశం అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా పాల్గొని మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉండి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత పది సంవత్సరాల నుంచి బిఆర్ఎస్ పాలనలో అనేక సార్లు పేదలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు పెట్టి అధికారుల చుట్టూ,ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగి తిరిగి అలిసిపోయారని నర్సింహ ఆవేదన వెలిబుచ్చారు.ప్రజా సంక్షేమం పట్టకుండ,ప్రజలను ఇబ్బంది పెట్టిన బిఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్ పార్టీకి అధికారమిస్తే గెలిచే వరకు అనేక సంక్షేమ పథకాలు ప్రకటించిన ఈ ప్రభుత్వం సంవత్సరం గడుస్తున్నా ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.అమలు చేయడంలో గత ప్రభుత్వ విధానాలే అమలు చేస్తుందని విమర్శించారు.దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తానన్న ఈ ప్రభుత్వం ఒక్కొక్క గ్రామంలో 100 నుండి 200 మంది దాకా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు పెట్టుకుంటే కేవలం 20 నుండి 50 మందికి మాత్రమే రేషన్ కార్డులు సాంక్షన్ అయినట్టు చెప్తున్నారని అన్నారు.మరి మిగతా వారి పరిస్థితి ఏమి కావాలని వారు ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రభుత్వము అర్హత కలిగి దరఖాస్తు చేసుకొన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని రేషన్ కార్డులు అందరికీ ఇచ్చేవరకు సిపిఎం ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని నర్సింహ హెచ్చరించారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,పార్టీ మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్,అన్నంపట్ల కృష్ణ,కొండమడుగు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు.

### తెలుగుదేశం పార్టీ మండల నాయకులు.



దామరచర్ల మండలం.జనవరి 18.(జనసముద్రం న్యూస్):

పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ మండల నాయకులు అన్నారు,ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,అనంతరం తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ సినీ ప్రపంచంలో రారాజుగా వెలిగి పేద ప్రజలు కడుపునిండా అన్నం తినాలని పేద ప్రజలకు న్యాయం చేయాలనే సంకల్పంతో పార్టీని స్థాపించి 9 నెలల లోనే అధికారంలోకి తీసుకొచ్చి అనేకమైనటువంటి పథకాలను ప్రవేశపెట్టి చిరకాలం పేద ప్రజల మనసులలో స్థానం సంపాదించుకున్న ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాన్య నాయక్,నాగుల్ మీరా,టిడిపి జానీ,రొండి మల్లికార్జున్,సైదులు, సుబ్బా రావు, సైదా నాయక్, ఆనంద్ కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీవాణి విద్యాలయంలో పూర్వ విద్యార్థుల స్వర్ణ స్వర్ణోత్సవాలు



జన సముద్రం నివసి జిల్లా ప్రతినిధి

శ్రీ వాణి విద్యాలయం స్వర్ణోత్సవాల్లో భాగంగా రేపు అనగా 19 ఆదివారం భువనగిరి పట్టణం సాయి కన్వెన్షన్ హాల్లో ఏర్పాట్లను శనివారం సాయంత్రం పూర్వ విద్యార్థులు పర్యవేక్షిస్తున్న దృశ్యం. సుమారు 1000 మంది విద్యార్థులు పాల్గొనే ఈ స్వర్ణ ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు డిసిపి రాజేష్ చంద్ర డీఈవో, అడిషనల్ ఎస్పీ రాహుల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పాల్గొనున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శ్రీ వాణి విద్యాలయం పూర్వ విద్యార్థులు వీలు చేసుకుని తప్పక ఈ యొక్క స్వర్ణోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు...ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పడమటి జగన్మోహన్ రెడ్డి, మంచాల శ్యాంసుందర్, కాచం రాము, పొద్దుటూరి నాగేందర్, దొంత లక్ష్మణ్, బెలిదే గణేష్, కొలుపుల వివేకానంద, బి వెంకటేష్, మనోహర్ పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

**దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు**

**సినీ రాజకీయ రంగాలకు లో విశ్వవిఖ్యాతుడు**

**మహానేత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ గారికి భారతరత్న ఇచ్చి సత్కరించండి**

**కేంద్ర ప్రభుత్వానికి ఎన్టీఆర్ అభిమాన సంఘం విజ్ఞప్తి**



జన సముద్రం జనవరి 18, ఉప్పల్ ఇంచార్జ్:–

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరుపేదలకు ఆహార భద్రత కల్పించి,పక్క ఆవాసం కల్పించడం లక్ష్యంగాఎన్నో సంక్షేమ పథకాల అమలు చేసిన పేదల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న మహానుభావుడు ఎన్టీఆర్ అని రామంతపూర్ తెలుగుదేశం పార్టీ అభిమానులు పేర్కొన్నారు .స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని రామంతపూర్ లోని కృష్ణ హోటల్ చౌరస్తా వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభిమానులు మాట్లాడుతూతెలుగుజాతికి, సంస్కృతికి భాషకు ఎనలేని సేవలందించడని కొనియాడారు. అంతేకాక సినీ రంగంలో ప్రవేశించి పేద ప్రజలకు సేవ చేయాలని దృఢ సంకల్పంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అతి తక్కువ కాలంలోనే ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపాడని అన్నారు. అదేవిధంగా ముఖ్యంగా యువతకు రాజకీయాలను నేర్పి ఆదర్శవంతమైన పరిపాలన అందించిన మహానుభావుడు వ ఎన్టీఆర్ ఒక్కడేనని పేర్కొన్నారు. అలాగే తెలుగు జాతి గౌరవాన్ని పెంచేందుకు ఎంతో కృషి చేసి దేశంలో తెలుగు భాషకు వన్నెతెచ్చిన మహానుభావుడు అన్నారు. అంతేకాక పేదలకు ఒక్క రూపాయలకే కిలో బియ్యం, ఇల్లు లేని పేదలకు ఇల్లు నిర్మించి అందించి పేదల జీవితాల్లో మెరుగులు నింపడం జరిగిందని కొనియాడారు. అలాంటి మహానుభావుడిని తెలుగు రాష్ట్రాల ప్రజలు ఏనాడు మర్చిపోరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర నరసింహ, బుర్ర మహేందర్, ఎన్ చంద్రం, కే లక్ష్మణ్, వి సురేష్, జి శంకరయ్య, రవి, బిక్షపతి ,టిడిపి ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాది అమృతుల్య బెల్లం చాయ్






జనసముద్రం న్యూస్ జనవరి 18 నియోజకవర్గ ఆర్తి అలవాల రవికుమార్ హుజూర్నగర్ పట్టణంలో ఇందిరా చౌక్ సెంటర్లో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్ రెడ్డి హుజూర్నగర్ మున్సిపల్ చైర్మన్ వెల్లి అర్చన రవి గారు వైస్ చైర్మన్ కోతిసంపత్ రెడ్డి గారు రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదగిరి గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు హుజూర్నగర్ పట్టణంలో షాపుని ప్రారంభించిన ప్రస్తుతం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైదరాబాద్ అమృతుల్య బెల్లం టీ స్టాల్ 40 బ్రాంచ్ లు ఉండగా ఒకసారి సూర్యాపేట జిల్లా నేను 14 వరకు బ్రాంచీలు ఉన్నాయని తెలియజేస్తూ సాధారణంగా చక్కెరతో తయారు చేసే టి ఎక్కడైనా లభిస్తుంది బెల్లాంటి మాత్రం అరదు అందుకే హుజూర్నగర్ లో ఏర్పాటు చేయాలని భావించినారు బెల్లం ఛాయతో అనేక ప్రయోజనాలు దీని గురించి తెలుసుకొని చాలామంది వచ్చి వెళ్ళండి తాగి వెళ్తున్నారు అనారోగ్యకారంగా చక్కెర పదార్థాలను తీసుకునేందుకు చాలామంది వెనుకంచి వేస్తున్న రోజు షుగర్ వ్యాధి దోస్తులు శుభకాయం ఉన్నవాళ్లు చక్కెర పదార్థాలు తినాలంటేనే భయపడతారు అందుకే పట్టణంలో బెల్లం చాయ్ హైదరాబాది అమృత్యుల్య అందుబాటులోకి తీసుకు రాగల స్థానికులు ఇష్టంగా తాగుతున్నారు పెళ్ళాం సాయి వాళ్ళ వ్యాధి నీ నియంత్రించడంలో పాటు రోగనిరోధక శక్తి పెంచుతుంది రక్తహీనతలను తగ్గిస్తుంది కీళ్ల నొప్పులు రక్తపోటును సైతం అదుపులో ఉంచుతుందని స్థానికులు చెబుతున్నారు చక్కెర కారణంగా చాయ్ తాగలేక పోతున్నా అనేకమంది ఈ బెల్లం చాయ్ తాగుతున్నారు ఛాయను ఆశీర్వదించడంలో పాటు ఆరోగ్య ప్రయోజనాలు పొందుతున్నామని చెబుతున్నారు

# సిపిఐ(ఎం) నాల్గవ రాష్ట్ర మహాసభల పోస్టర్లు ఆవిష్కరణ




ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జనవరి 18 మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణంలోని రామాలయం కాలనీలో సిపిఐ (ఎం) నాల్గవ రాష్ట్ర మహాసభల పోస్టర్ను విడుదల చేయనైనది. అనంతరం పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్ కనికరపు అశోక్ మాట్లాడుతూ, తెలంగాణ నాల్గవ రాష్ట్ర మహాసభలు 2025 జనవరి 25 నుండి 28 వరకు, సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయని తెలిపారు. సిపిఐ(ఎం) పార్టీ ప్రజల పక్షాన నికరంగా నిలబడే పార్టీ అని, కష్టజీవుల పార్టీ సిపిఎం అని తెలిపారు. బూర్జువా పార్టీలు ప్రజల్ని ఇక్కట్ల పాలు చేస్తూ అసమాన తలను పెంచుతుందని,పెట్రోల్ డీజిల్, గ్యాస్ రోజు వారి వాడుకునే సరుకుల ధరలు విపరీతంగా పెంచి బతకలేని దుర్భర స్థితిలోకి ప్రజలను నెట్టివేస్తున్నదని, తెలిపారు. కామ్రేడ్ కొండగుర్ల లింగన్న జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన, ప్రజల సమస్యలు మాత్రం తీరడం లేదని, యువత నిరుద్యోగంలో కూలీలు కార్మికుల బ్రతుకులు దయానియంగా ఉన్నాయని అన్నారు. దేశ,రాష్ట్ర,ఆర్థిక, రాజకీయ,సామాజిక సమస్యలను చర్చించి రాబోయే కాలంలో నిర్వహించబోయే ఉద్యమాలు పోరాటాలకు ప్రణాళిక రూపొందించుకోవడానికి రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నది. రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచిగా నిల్వనున్నాయి మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూకటి కారు బుచ్చయ్య, అంబటి లక్ష్మను, దాసండ్ల రాజన్న, ఎస్.కె అబ్దుల్లా, పర్ల కనకయ్య, ఒడిపల్లి చంద్రయ్య, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులు ఎప్పటికప్పుడు తమ భద్రతా ఏర్పాట్లను సమీక్షించుకొని మెరుగుపరుచుకోవాలి: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్

**సీసీటీవీ కెమెరాల ద్వారా , ఇతర ఆధునిక టెక్నాలజీ తోడుతో**

**బ్యాంకు దోపిడీలు, దొంగతనాల వంటి నేరాలను నివారించవచ్చు.**




మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 18:రాయపర్తి, బీదర్ మరియు మంగళూరులో ఇటీవల జరిగిన బ్యాంక్ దోపిడీ సంఘటనల నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో ముందస్తు నేరనివారణ చర్యలలో భాగంగా బ్యాంకులకు తగిన విధంగా భద్రత కల్పించడానికి మరియు బ్యాంకుల పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టడానికి బ్యాంకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు భద్రతాపరమైన ఏర్పాట్ల గురించి శనివారం నేరెడ్మెట్ లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో సిపి సుధీర్ బాబు ఐపీఎస్ రాచకొండ పరిధిలోని అన్ని రకాల బ్యాంకుల ప్రధాన అధికారులు మరియు ఇతర సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ... బ్యాంకింగ్ రంగం అనేది సొసైటీ మనుగడకు మరియు పలు రకాల వ్యాపార వాణిజ్య కార్యకలాపాల గమనానికి మూలస్తంభం వంటిదని పేర్కొన్నారు. ప్రజలు తమ కష్టార్జితాన్ని ఎంతో నమ్మకంతో బ్యాంకులో దాచుకుంటారని మరియు వ్యాపార వాణిజ్య కార్యకలాపాల ద్వారా తమ ఎదుగుదల కోసం బ్యాంకులపైనే ఆధారపడతారని తెలిపారు. అటువంటి బ్యాంకులకు తమ వంతు బాధ్యతగా తగిన రక్షణ కల్పించడానికి పోలీసుశాఖ చేస్తున్న దైనందిన పెట్రోలింగ్ గస్తీ విధులలో భాగంగా బ్యాంకుల పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం జరుగుతోందని పేర్కొన్నారు. అయితే రాయపర్తి, బీదర్ మరియు మంగళూరులో ఇటీవల జరిగిన బ్యాంక్ దోపిడీ సంఘటనలు బ్యాంకుల భద్రత యొక్క బలహీనతలను బయటపెట్టాయని, పోలీసు శాఖ ఎన్ని భద్రతాపరమైన చర్యలు చేపడుతున్నప్పటికీ, తమవంతుగా గస్తీ విధులు నిర్వహిస్తున్నప్పటికీ బ్యాంకులు పాటిస్తున్న పాతకాలపు లోపభూయిష్టమైన భద్రతాపరమైన ఏర్పాట్లు మరియు అజాగ్రత్త చర్యల మూలంగా కొన్ని బ్యాంకు దోపిడీల వంటి నేరాలు పునరావృతం అవుతున్నాయని కమిషనర్ తెలిపారు. ఇటీవలి ఘటనల నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలోని 489 బ్యాంకులను తమ అధికారులు సందర్శించి భద్రతా చర్యలను సమీక్షించినట్టు పేర్కొన్నారు. నాణ్యత లేని బ్యాంకు భవనాలు, బలహీనమైన భద్రతా ఏర్పాట్లు మరియు లాకింగ్ వ్యవస్థ, సెక్యూరిటీ గార్డులు అప్రమత్తంగా లేకపోవడం లేదా అసలు నియమించుకోకపోవడం, పాత కాలం నాటి అలారం వ్యవస్థ, సీసీటీవీలు లేకపోవడం, డేటా ఫుటేజ్ సింగిల్ బ్యాకప్ మాత్రమే ఉండడం వంటి లోపాలు కలిగిన బ్యాంకులను గుర్తించి, తీసుకోవలసిన చర్యలను కమిషనర్ బ్యాంకుల ప్రతినిధుల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ బ్యాంకుల ప్రతినిధులకు భద్రతా పరమైన మౌలిక సదుపాయాల గురించి పలు విలువైన సూచనలు చేశారు. బ్యాంకు ప్రాంగణంలో అవసరమైన అన్నిచోట్ల సీసీటీవీ కెమెరాలను అమర్చుకోవాలని, దొంగతనాల వంటి నేరాల నివారణకు సీసీటీవీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడటమే కాక బ్యాంకు దోపిడీల వంటి తీవ్రమైన నేరాల పరిశోధనలో సీసీటీవీ ఫుటేజ్ అతి ముఖ్యమైన సాక్ష్యంగా నిలుస్తుందని పేర్కొన్నారు. బ్యాంకు ఎంట్రీ మరియు ఎగ్జిట్ పాయింట్లు, క్యాష్ కౌంటర్లు మరియు స్ట్రాంగ్ రూమ్‌లతో సహా అన్ని ముఖ్యమైన ప్రాంతాలను కవర్ చేసేలా 24/7 పనిచేసే సీసీటీవీ కెమెరాలు అమర్చాలని, ఫుటేజ్ క్లౌడ్ నిల్వ (ప్రత్యామ్నాయ నిల్వ) ఉండేలా చూసుకోవాలని మరియు బ్యాటరీతో పనిచేసే స్టోరేజ్ కలిగిన రహస్య కెమెరాలను అమర్చాలని సూచించారు. తెలంగాణ ప్రజా భద్రతా చట్టంలో నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ట్రెజరీ యొక్క సాంకేతిక భద్రత ఆర్ బి ఐ సూచించిన కనీస ప్రమాణాల కంటే తక్కువగా ఉండకూడదని పేర్కొన్నారు. అక్రమ చొరబాట్లు నిరోధించడానికి కిటికీలకు గ్రిల్స్ ఉండాలని, వాహన దాడులను నిరోధించడానికి కంచెలు, గేట్లు, బొల్లార్డ్‌లు మరియు వాహన బారికేడ్‌ల వంటివి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనధికారిక యాక్సెస్ నిరోధించడానికి ఎప్పటికప్పుడు అందుబాటులోకి వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, నూతన భద్రతాపరమైన పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ సూచించారు. తమ బ్యాంకులను సైబర్ నేరగాళ్ళ నుంచి రక్షించుకోవడానికి తమ సాఫ్ట్వేర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ ఉండాలని అంతేకాకుండా సూచించారు. ఏటీఎంలలో డబ్బు నింపే వాహనాలకు రక్షణగా నిర్దేశిత నియమాలకు అనుగుణంగా శిక్షితులైన సిబ్బందిని కాపలాగా పంపాలని ప్రత్యేకంగా సూచించారు.బ్యాంకుల భద్రత కోసం పోలీసు వారి సూచనలను తప్పనిసరిగా పాటించాలని, అవాంఛిత సంఘటనలు తమ దృష్టికి రాగానే తక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలని బ్యాంకుల ప్రతినిధులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర ఐపీఎస్, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి మల్కాజ్గిరి పద్మజ ఐపిఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డీసీపీ ఎస్ఓటి 1 రమణా రెడ్డి, డిసిపి ఎస్ఓటి 2 మురళీధర్, ఏసీపీ ఐటీ సెల్ నరేందర్ గౌడ్, ఏసీపీ సీసీఆర్బి రమేష్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## పిడిఎస్ బియ్యం లోడు లారీ బోల్తా

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.18,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి – చిట్యాల రహదారి,భువనగిరి మండలం అనాజిపురం స్టేజ్ సమీపంలో శనివారం పిడిఎస్ బియ్యం లోడుతో వెళ్తున్న లారీ ప్రమాదవశాత్తు బోల్తా పడింది.వలిగొండ నుంచి భువనగిరి వైపు వెళ్తుండగా లారీ పల్టీ కొట్టిందని స్థానికులు తెలిపారు.ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని చెప్పారు.లారీ ఆలేరులోని సివిల్ సప్లై గోదాముకు వెళ్తున్నట్లుగా సమాచారం.



## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించిన

### - కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్

మెదక్ జిల్లా ప్రతినిధి, జనవరి 18 (జన సముద్రం న్యూస్ ):–

మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని రంగంపేట దుంపలకుంట తదితర గ్రామాలలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించిన కొల్చారం ఎస్సై మహ్మద్ గౌస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ మోసాలు చాలా పెరిగిపోయాయని ఇట్టి విషయంపై ప్రజలు తెలియని వ్యక్తుల ద్వారా, కొత్త కొత్త నంబర్ల ద్వారా ఫోన్లు వస్తే ఫోను ఎత్తితే వాళ్ళు మేము బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామని, మీ అబ్బాయి పై కేసు నమోదు అయిందని కావచ్చు, లేదా మీకు పెద్ద మొత్తంలో లాటరీ తగిలిందని కావచ్చు పలు రకాల అబద్ధాలు చెప్పి చదువు రానివారే టార్గెట్ గా ముఖ్యంగా వ్యవసాయదారులను, మహిళలను టార్గెట్ చేస్తూ తమ యొక్క ఓటీపీ నంబరు, బ్యాంకు ఖాతా నెంబర్ చెప్పమని ఫోన్లు చేయడం జరుగుతుందని ఇలాంటి విషయంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే ఫోన్ కాల్ కట్ చేయాలని సైబర్ మోసాలకు సంబంధించిన నెంబరు 1930 కు కాల్ చేసి తెలుపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారీగా ప్రజలు, పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాల సర్వే చేస్తున్నందున ప్రజావాణి రద్దు

### -యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి18,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లో ప్రజల సమస్యలను తెలుసుకోవడం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేశామని కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.జిల్లాలో అన్ని శాఖల అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల సర్వే చేస్తున్నందున ఈ ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు.జిల్లా ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.




## మున్సిపాల్టీ ఏర్పాటు పై అశ్వారావుపేట కాంగ్రెస్ నాయకులు హర్షం

**- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాయకులు.**

జనసముద్రం న్యూస్ అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల గ్రామపంచాయతీని. మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం. కాంగ్రెస్ పార్టీ నాయకులు.హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మంత్రులు. బట్టి విక్రమార్క. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. తుమ్మల నాగేశ్వరరావు. ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంచి పరిణామం చోటు చేసుకుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో మున్సిపాలిటీ ఉండి ఒక్కఅశ్వారావుపేట నియోజకవర్గంలోనే లేదన్నారు. దాన్ని గుర్తించిన ముగ్గురు మంత్రులు. తీసుకున్న నిర్ణయంపై మున్సిపాలిటీలోని గ్రామాల ప్రజల సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. మునిసిపాలిటీ నుంచి వచ్చే నిధుల ద్వారా అభివృద్ధి జోడెద్దుల గుర్రంలా పరిగెడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ ప్రకారం త్వరితగతిన మున్సిపాలిటీ ఏర్పాటు చేసి కార్యాలయాన్ని నిర్మించాల్సిందిగా అధికారులను కోరారు. ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్న ముగ్గురు మంత్రులకు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు జూపల్లి రమేష్. తుమ్మ రాంబాబు. సుంకవల్లి వీరభద్రరావు. జూపల్లి ప్రమోద్. నంద్రు రమేష్. కేదార్నాథ్. చిన్నంశెట్టి సత్యనారాయణ.పణి. నార్లపాటి రాములు. పసుపులేటి రామస్వామి. తదితరులు పాల్గొన్నారు

# డప్పు చప్పుళ్ల తో హైదరాబాద్ దద్దరిల్లిపోవాలి

**ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ**

హుజుర్ నగర్:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం అమరవరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేరీగా మట్టపల్లి మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా పొట్టేపంగు సతీష్ కుమార్ మాదిగ,ఉపాధ్యక్షులు మీసాల చంటి మాదిగ,ప్రధాన కార్యదర్శి తేళ్ళ గోపి మాదిగ,కోశాధికారి పోలే మురళి మాదిగ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 ఏండ్లగా సుదీర్ఘగా పోరాటంలో ఎన్నో ఒడిదుడుకులు,ఎన్నో అవమానాలుఎదుర్కొన్నరు ఆయన పడిన కృషి ఫలితమే ఈనాడు సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూల తీర్పును ఇవ్వడం జరిగిందని, సుప్రీంకోర్టు అను కూల తీర్పునివ్వడంతో ఎన్నో ఏండ్ల నుంచి దాని ప్రతి ఫలం అనుభవిస్తున్న మన మాల సోదరులు వర్గీకరణను అడ్డుకోవటం కోసం ఎన్నో ఎత్తులు వేస్తూ అధికార బలం,అంగబలం తో వర్గీకరణకు అడ్డుపడుతున్నారని అన్నారు. మందకృష్ణ మాదిగ తలపెడుతున్న ఫిబ్రవరి 7న హైదరాబాదులో లక్ష డబ్బులు- వేలగొంతులు మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని,వాళ్లు వేసే ఎత్తులను,చిత్తూ చేయాలని యువకులు,మాదిగ పెద్దలు, మాదిగ జాతి బిడ్డలు ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘం నాయకులు పెద్ద ఎత్తున కదిలి రావాలని,మన డప్పు చప్పుళ్ల తో హైదరాబాద్ మహానగరం దద్దరిల్లిపోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఎం జె ఎఫ్ సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ మాదిగ,ఎం జె ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు బయ్యారపు రవీంద్ర మాదిగ,పుట్టెపొంగు వీరబాబు,రెడపంగు లజర్, పొట్టేపంగు సైదులు,తేళ్ళ విజయ్, నాగేష్,లక్ష్మణుడు,రవి,వీరబాబు,నాగరాజు,శ్రీకాంత్, వెంకన్న,పుష్పరాజు, జకర్, యువకులు,మాదిగ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలు శాఖల వారీగా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**- అధికారులను కలెక్టర్ ఆదేశాలు**

**- జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలు**

మెదక్ జిల్లా ప్రతినిధి, జనవరి 18 (జన సముద్రం న్యూస్ ):- శనివారం కలెక్టర్ సమావేశాల్లో వివిధ శాఖల అధికారులతో జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్లో యధావిధిగా జెండా ఎగరవేయడం ఉంటుందని, జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరుపుకునే జనవరి 26 రిపబ్లిక్ డే అత్యంత వైభవంగా నిర్వహించాలని , ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లబ్ధిదారులకు అందించే విషయంపై సిద్ధంగా ఉండాలన్నారు, సమగ్ర సమాచారంతో రిపబ్లిక్ డే ఇన్విటేషన్ కార్డ్స్ తయారు చేయాలని కలెక్టరేట్ ఏవో ను ఆదేశించారు. శాఖల వారీగా చాపట్టబోయే కార్యక్రమాలపై కార్యాచరణ ముమ్మరం చేయాలన్నారు త్రాగునీరు, శానిటేషన్ , మున్సిపల్ కమిషనర్ చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్య ప్రణాళికాధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి సమన్వయంతో ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల పై ప్రాధాన్యతనిస్తూ , నూతన పథకాలు ఆమలను పరిగణలోకి తీసుకోవడంతో పాటు శాఖల వారి సమగ్ర సమాచారం తో ముఖ్యఅతిథిల ప్రసంగం తయారు చేయాలన్నారు, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా 108 అంబులెన్స్ సిద్ధం చేసుకోవడంతో పాటు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు, జిల్లా విద్యాశాఖ, ఆరోగ్య, ఆర్టీసీ శకటాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు, జిల్లా విద్యాశాఖ ద్వారా సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించడానికి ముఖ్య అతిథులను, ప్రజలను మెప్పించే విధంగా సరికొత్త ప్రదర్శనలు చేయాలన్నారు, సైబర్ నేరగాళ్లు, రోడ్డు ప్రమాదాలు యువత మొబైల్ ఫోన్స్ , ఇన్స్టాగ్రామ్ వాడకం ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని వారిలో చైతన్యం వచ్చే దిశగా సంబంధిత శాఖల ద్వారా స్క్రిప్ట్ నాటకం రూపంలో చూపించాలన్నారు, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల అందించే విషయంలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో ఆర్థిక అభివృద్ధి, సామాజిక అభివృద్ధి, సుపరిపాలన, విధుల యందు చిత్తశుద్ధి సంబంధిత అంశాలలో ప్రథమ స్థానంలో ఉన్న ఉద్యోగులను మాత్రమే ఎంపిక చేయాలన్నారు, అగ్నిమాపక శాఖ , పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన పెంపొందించే కార్యక్రమాలు చేయాలన్నారు. షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవో రమాదేవి, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

జనసముద్రంజనవరి 18 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతిని ఈరోజు కూనవరం రోడ్డు లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్ల వెంకటరావు గారు భద్రాచలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్, షేక్ అజీమ్, కంభంపాటి సురేష్ కుమార్, కుంచాల రాజారాం , కోనేరు రాము , అడుసుమల్లి జగదీష్ రావు, చల్లగుళ్ళ నాగేశ్వరరావు, కొర్లపాటి రాము, దేసప్పా, భద్రాచలం సొసైటీ అధ్యక్షులు అబ్బినేని శ్రీనివాసరావు, తాళ్లూరు చిట్టిబాబు, దాసయ్య, టి శ్రీనివాసరావు, రేపాక రాంబాబు, తాత సీత, గౌతమి అచ్యుతరావు, పోటు వెంకటేశ్వర్లు, కొడాలి వెంకటేశ్వర్లు, రాంబాబు, కొడాలి చంటి, కొండవీటి అశోక్ కుమార్, తుము శ్రీను, టిఆర్ఎస్ నాయకులు ఆకోజు సునీల్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు గారు ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు గారు చేసిన అనేక సంక్షేమ పథకాలు గిరిజన దళిత బిసి వర్గాలు మహిళలకు చేరువయ్యాయని అయి ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని మండల వ్యవస్థ తీసుకొచ్చి సు దూర ప్రాంతాలు ప్రయాణించాల్సిన ప్రజల యొక్క కష్టాలు పోగొట్టి మండల వ్యవస్థ ద్వారా అన్ని శాఖలు ఒక దగ్గరగా తీసుకొచ్చి ప్రజలసమస్యల పరిష్కారానికి విశేషకృషి చేశారని,ఆయన యొక్క సేవలను గుర్తు చేసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎన్టీఆర్కు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నిరుపేదల కల.. రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు నేరవేర్చాలి.

**-రేషన్ కార్డుల మంజూరు తర్వాతే పథకాలు అమలు చేయాలి.**

**ఇది ప్రజాపాలన ప్రభుత్వమా... పైరవీకారుల పాలనా?**

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు.**

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, శనివారం జనవరి 18 :- నిరుపేదల కల రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు నేరవేర్చాలని, రేషన్ కార్డుల మంజూరు తర్వాతే పథకాలు అమలుచేయాలని, రేషన్ కార్డుల సర్వే లిస్టు ప్రజాపాలన ప్రభుత్వనిదా? లేక పైరవీకారులదా అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజాపాలనలో వేలాది మంది దరఖాస్తు చేసుకోని, సమగ్ర కుటుంబ సర్వేలో వివరాలను అధికారులకు వెల్లడించారన్నారు. 22 గ్రామ పంచాయతీలలో రేషన్ కార్డుల సర్వే చేస్తున్న పంచాయతీ కార్యదర్శుల వద్ద ఉన్న జాబితాలో సగానికి సగం మాత్రమే ఉన్నాయని అన్నారు. ఆ జాబితా కూడా ఏ సమయంలో, ఏ ప్రభుత్వం సేకరించిన వివరాలలో అధికారులు కూడా తెలపలేని పరిస్థితి దాపురించదని అన్నారు. కొత్త రేషన్ కార్డులు వస్తాయని ఎదురుచూస్తున్న యువజంటలకు, నిజమైన అర్హులకు చివరకు నిరాశ మిగిలిందని అన్నారు. దీంతో పాటు ప్రభుత్వం అందించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హత ఉండాలంటే రేషన్ కార్డు ప్రామాణికంగా ప్రభుత్వ నిబంధన ఉందని అన్నారు. జనవరి 26న ప్రభుత్వం ఇచ్చే 4 పథకాలు నిజమైన అర్హులకు అందుతాయనే నమ్మకాన్ని ప్రజల్లో పోగుట్టుకుంటుందని అన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, ప్రజలు అడిగే ప్రతి ప్రశ్నకు జవాబుదారీగా ఉండాలని కోరారు. రేషన్ కార్డులకు మంజూరు చేయకుండా పథకాలు అమలు చేస్తే నిజమైన అర్హులకు తీరని నష్టం జరుగుతుందని, ప్రభుత్వం పునరాలోచన చేయాలని సూచించారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని, లేనియెడల భారత కమ్యూనిస్టు పార్టీ పక్షాన ప్రజాపోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్, నాయకులు వంగాల కృష్ణ, గుంపుల జయరాజు, రెడ్డిమల్ల సంఘమేశ్వరరావు, నిడిది శ్రీనివాసరావు,వంగాల రామచంద్రరావు, ఏఐవైఎఫ్ నాయకులు జి మనీష్, వై గిరి పాల్గొన్నారు




# చనిపోయిన నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధిభువనగిరి మండలంలోని తాజ్పూరి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినకుటుంబాలకు తన వంతు సహాయంగా ఆర్థిక సాయం టిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మృతిచెందిన కుటుంబాలకు ఓరుగంటి నరసింహ గౌడ్, 5000కోట ఎల్లమ్మ కుటుంబ 5000,షేక్ మున్నబి కుటుంబానికి,5000 తన వంతు సాయంగా ర్యాకల శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి తనకు చేతనైన సాయం తలవద్దు అందిస్తూ ఉంటాను సేవా కార్యక్రమాలు చేస్తుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి రమేష్ గౌడ్ గంజి సందీప్, పండుగ కిరణ్, బోమ్మారాపు బాలరాజ్, షేక్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.





## డిసిసి అధ్యక్షుడిని గట్టు మైసమ్మ జాతరకి ఆహ్వానించిన కాంగ్రెస్ నాయకులు

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (జనవరి 18) జనసముద్రం న్యూస్ మేడ్చల్ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డికి ఈ నెల 19వ తేదీ ఆదివారం రోజున ఘట్కేసర్ మున్సిపాలిటీలో జరుగబోయే శ్రీ శ్రీ శ్రీ గట్టు మైసమ్మ జాతరకి రావాలని కోరుతూ ఆహ్వానన్ని అందించిన ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముల్లి జంగయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాల్ యాదవ్,కౌన్సిలర్ కడుపోలా మల్లేష్,ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,ఉపాధ్యక్షులు నాగరాజు,డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి తదితరులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్దె కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**గ్రామాల్లో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి**

**హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతా**

**రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**

**5గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.**

చిగురుమామిడి (జన సముద్రం న్యూస్ ప్రతినిధి):గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సమగ్ర అభివృద్దే చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు.శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంతోపాటు నవాబుపేట,కొండాపూర్, సుందరగిరి,రామంచ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపనలు చేశారు.నవాబుపేట గ్రామంలో 20లక్షల రూపాయలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి, సీసీ రోడ్ల నిర్మాణాలకు జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మికిరణ్, ఆర్డిఓ మహేష్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.కొండాపూర్ గ్రామంలో 15లక్షల రూపాయలతో సిసి రోడ్లు మురికి కాలువల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు.సుందరగిరి నుండి వయా బంజరపల్లి మీదుగా చిగురుమామిడికి ఎక్స్ రోడ్ వరకు 22లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి, 35 లక్షలతో సిసి రోడ్లు,డ్రైనేజీ ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. చిగురుమామిడి నుండి పీచుపల్లి వరకు రెండు కోట్ల 95 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి, 45లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణానికి, చిగురుమామిడి బైపాస్ రోడ్డు నుండి లేకుండా వరకు కోటి 97లక్షలతో బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.రామంచ గ్రామంలో 12లక్షల రూపాయలతో చేపట్టి అంగన్వాడి భవనానికి మంత్రి శంకుస్థాపనలు పూర్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్నిరంగల్లో అభివృద్ధి చేసేందుకు తన శాయశక్తుల కృషి చేస్తున్నానని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతుందని అన్నారు.ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ వస్తుందని,దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు రెండు లక్షల రుణాలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు.గ్రామాల్లో ఎక్కడైనా ప్రజలకు సమస్యలుంటే తన దృష్టికి గాని అధికారుల దృష్టికి గాని తీసుకురావాలని పేర్కొన్నారు.గ్రామాల్లో తాగునీరు సమస్య లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## టోకెన్ సమ్మె విజయవంతం: కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం

భూ నిర్వాసితులకు పర్మినెంట్ ఉద్యోగాలు కల్పించాలి: హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్: :జనసముద్రం న్యూస్ జైపూర్ జనవరి 18: జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, అన్ని అలవెన్స్ ల తో పాటు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని శనివారం రోజున టోకెన్ సమ్మె ను హెచ్ఎంఎస్ కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో ఎస్టిపిపి కాంట్రాక్టు కార్మికులు నిర్వహించారు. సింగరేణిపవర్ ప్లాంట్ ప్రధాన గేటు వద్ద జరిగిన ఒక్కరోజు టోకెన్ సమ్మె కు నాయకత్వం వహించిన హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం జైపూర్ పవర్ ప్లాంట్ ను పవర్ మెక్ ప్రవేట్ సంస్థకు ప్లాంట్ నిర్వహణ బాధ్యతను కట్టబెట్టడంతో పవర్ మెక్ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికులు తక్కువ వేతనానికి పని చేస్తున్నారని, సింగరేణి యాజమాన్యం కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తుందని, రాష్ట్రంలోని ఇతర పవర్ ప్లాంట్ లో కార్మికులకు అందజేస్తున్న అటువంటి అన్ని అల వెన్స్ లను జైపూర్ పవర్ ప్లాంట్ కార్మికులకు వర్తింపజేయాలన్నారు. అదే మాదిరిగా స్థానిక యువతకు చిన్నచిన్న ఉద్యోగాలు కల్పిస్తూ, ఇతర రాష్ట్రాల వారికి ఉన్నత ఉద్యోగాలు కల్పిస్తూ ఉద్యోగాలలో పెద్ద పీట వేస్తున్నారని అలా కాకుండా భూ నిర్వాసితులకు స్థానిక యువతకు థర్మల్ పవర్ ప్లాంట్ లోఉద్యోగాలు కల్పించాలని ,సింగరేణి ప్రభావిత గ్రామాలను సింగరేణి యాజమాన్యం పవర్ ప్లాంట్ కు భూసేకరణ చేసేటప్పుడు భూ నిర్వాసితులకు పర్మినెంట్ ఉద్యోగం అని చెప్పి ఇప్పుడు కాంటాక్ట్ కార్మికులుగా వారిని విధుల్లోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. సింగ రేణి యాజమాన్యం చెప్పిన మాటలను నిలబెట్టుకోవాలని, జైపూర్ పవర్ ప్లాంట్ నుండి వెలువడుతున్న కాలుష్యంతోని పవర్ ప్లాంట్ ప్రభావిత గ్రామాల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, పవర్ ప్లాంట్ ప్రభావిత గ్రామాలలో సింగరేణిసంస్థ ద్వారా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలని, పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరారు. టోకెన్ సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి కొందరు అధికారులు కుట్రలు చేశారని అన్నారు.కార్మికులు ఐక్యమత్యంతో తమ డిమాండ్లను సాధించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ యూనియన్ శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్, జైపూర్ పవర్ ప్లాంట్ హెచ్ ఎం ఎస్ నాయకులు విక్రం, సాయి కృష్ణారెడ్డి, వంటకాల అనిల్ రెడ్డి, రిక్కుల నరసింహారెడ్డి, సంపత్, నోముల బాలయ్య, కళాబృందం సభ్యులు రమేష్ హెచ్ఎంఎస్ యూనియన్ కార్యకర్తలు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# నాయకుడు కాదు మహా సేవకుడు

**పేద, మధ్యతరగతి, కార్మిక, కర్షకులకి, బడుగు బలహీన వర్గాలకు అండ ఉన్న జక్కు భూమేష్**

**రాబోయే స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో జనరల్ రిజర్వేషన్ వస్తే ప్రత్యార్థులకు చుక్కలే**

**ఓటమి దేవుడెరుగాక డిపాజిట్ దక్కిన గొప్పే,అంటున్న పట్టణ ప్రజలు**



ఖానాపూర్ నియోజకవర్గం జనవరి 18 జన సముద్రం న్యూస్

2019 సంవత్సరానికి ముందు ఒక సాధారణ వ్యాపారస్తులు సంస్థలలో సేవా కార్యక్రమాలు చేస్తూ సదాశిదాగా గడుపుతున్న జీవితం కానీ ఒక ఆలోచనతో పట్టణ అభివృద్ధి ఎలా ఉండాలో నిర్ణయించుకొని సాధారణ వ్యక్తిగా సర్పంచ్ ఎన్నికల్లోకి వచ్చి పొనకల్ పట్టణ కేంద్రానికి ఒక శక్తి లా మారాడు. జన సముద్రం న్యూస్ ప్రత్యేక కథనం అభివృద్ధి సేవ సంక్షేమం2019స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో ఒక సాధారణ వ్యక్తిల పోటీ చేసి పట్టణ ప్రజల ఆధ్వర్యంలో భారీ మెజారిటీతో గెలిచి పట్టణ ప్రతామ పౌరునిగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన నాటినుండి పేద మధ్యతరగతి కార్మిక కర్షకులకు బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ చిన్న పెద్ద భేదా లేకుండా ఎవరు ఎటువంటి సమస్యలు వారి వద్దకు తీసుకొచ్చిన నేనున్నానంటూ రేయి పగలు ఎండా వాన తేడా లేకుండా వారికోసం ముందుండి అభివృద్ధిని సాగించారు. 2020లో కొవిడ్ మహమ్మారి, సమయం లో చేసిన సేవ మరవ లేనిది:పట్టణ ప్రజలుపట్టణంలో నీ గల కాలనీలో నాళాలు సిసి రోడ్లు వేయిస్తున్న తరుణంలో ఒక్కసారిగా మూతపడిన వ్యాపార సంస్థలు ఆర్థిక సంస్థలు ప్రజలు ప్రాణాలతో బయటకు రావడానికి భయపడుతున్న సమయంలో నేనున్న మీకు అంటూ సొంత ఖర్చులతో కొన్ని వాడల వరకు వెళ్లి కొవిడ్ మహమ్మారిని ఎదిరించి వారికి నిత్యవసర సరుకులు అందించిన వైనం మరువలేనిది అంటూ పట్టణ ప్రజలు ఎంతో అభిమానం పెంచుకున్న తీరు హర్షించదగ్గది,అంటూ పట్టణ ప్రజలు నెమరేసుకున్నారు. 2021 కోవిడ్ మహమ్మారికి బలైన ఎన్నో కుటుంబాలకు:నేను ఉన్న అంటూ 2021లో కోవిడ్ మహమ్మారి మంచిర్యాల జిల్లాలో అత్యధిక శాతంగా జన్నారం మండలంలో మహమ్మరికి బలైన ఎన్నో కుటుంబాలు ఉన్నాయి. వారు తమ కుటుంబ పెద్దలను కోల్పోయిన సమయంలో పెద్దకొడుకుల నేను నన్ను వారికి సొంత ఖర్చులతో (జెసిబి) సహాయంతో గ్రామపంచాయతీ సిబ్బందిని ఏర్పాటు సహాయంతో.వారి కుటుంబ సభ్యులు ఎవ్వరు మృతదేహం దరిదాపుల్లోకి రాకున్నా వారికి నేనున్నానంటూ ముందుండి చేసిన దహన సంస్కారాలు, వారి కుటుంబం వల్ల వారు ఇప్పటికీ గుర్తు చేసుకుంటూ ఉన్నారు అంటే ఆషామాషీ సాహసం కాదు. కోవిడ్ సమయంలో ఒంటరిగా తిరుగుతూన్న పట్టణ ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంచుతూ కోవిడ్ బారిన పడిన వారికి అత్యవసర సరుకులు పంపిస్తూ వాడలలో కాలనీలలో కోవిడ్ నివారణకు సరిపడా స్ప్రేలుతో శుభ్రపరుస్తూ ఉండి వారి క్షేమయోగాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారి కుటుంబాలలో మనోధైర్యాన్ని నింపుతూ ఉన్న క్షణాలు వారి కుటుంబాలలో ఇప్పటికీ కన్నీళ్లను తెప్పిస్తున్నాయి అంటే మామూలు విషయం కాదు.2022 వరద బాధితులను కాపాడిన వైనం మండలానికే ఆదర్శం2022 జూన్ జూలైలో భారీ వర్షాలతో సంభవించిన జలప్రళయం అందరికీ తెలిసిందే గ్రామాలలో లోతట్టు వాడలలో ఉన్న సుందరయ్య కాలనీవాసులను బుడజంగాల కాలనీవాసులను పుట్టి కూడా వాసులను ముందస్తుగా అప్రమత్తం చేసి వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు నివాసంగా హై స్కూల్ లను ఏర్పాటు చేసి వారికి సరిపడా ఆహారాన్ని భారీ వర్షం లో కూడా ట్రాక్టర్ల సహాయంతో వారికి చేరువేసిన తీరు మర్చిపోలేనిది. అలాంటి సమయంలో భారీ వర్షాలతో పోటెత్తి ఇండ్లకు వరదలుస్తున్న తరుణంలో పట్టణం ప్రజలనే గాక మండలంలోని రోటి కూడా పుట్టి కూడా బాదం పెల్లి చింతగూడ తపాల్పూర్ వంటి గ్రామాలలో లోతట్టు వరద బాధితులను ప్రజలను అప్రమత్తం చేసి జెడ్పీఎస్ఎస్ బాయ్స్ హై స్కూల్లో వారికి నివాసమేర్పరిచి సొంత ఖర్చులతో ఆహారం సేద సామాగ్రి అందించినటువంటి సేవా తత్వం జన్నారం మండలంలోని గాక జిల్లాలోనే అత్యుత్తమైనదని మండల పట్టణ గ్రామ ప్రజలు అంటున్న వైనం హర్షణీయం మైనది.బతుకమ్మ పండగపై తన తోబుట్టిన ఆడబిడ్డల లాగా సొంత ఖర్చులతో ఏర్పరిచిన మినీ గ్రౌండ్ స్టేజి రహదారి గుండా వేసిన లైట్స్ పొనకల్ పట్టణం లో ఒక జాతరల వెలసిన తీరు పండగ వేళల అందరికీ చేరువయ్యే మనస్తత్వం పట్టణ ప్రజలకు చాలా చేరువయ్యేలా చేసిందని పట్టణ ప్రజలు అంటున్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో జనరల్ ఇస్తే తప్పకుండా జక్కు భూమేష్ ని ప్రజల్లో నాయకుని లాగా కాకుండా ఒక కుటుంబంలో పెద్దల చూసుకుంటామని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. ఇది జన సముద్రం న్యూస్ ప్రత్యేక కథనం ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది



## స్వర్గీయ ఎన్.టి.రామారావు విగ్రహానికి నివాళులర్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

మైదుకూరు, జనసముద్రం న్యూస్ జనవరి 18:-

స్వర్గీయ ఎన్టీ రామారావు గారి 29వ వర్ధంతి సందర్భంగా శనివారం మైదుకూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ... స్వర్గీయ ఎన్ టి రామారావు గతంలో రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని సేవలు చేశారన్నారు. పేదల సంక్షేమమే తమ ధ్యేయంగా అప్పట్లో పేదలకు కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి పేదల ముఖంలో చిరునవ్వు చూడడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## కాకులవరం గ్రామంలో “స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్” కార్యక్రమం

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 18

లక్కిరెడ్డిపల్లి మండలం కాకులవరం గ్రామం నందు శనివారం నాడు “స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్” కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పంచాయతీ సెక్రెటరీ సిరి బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ సిరి బాబు మాట్లాడుతూ.. మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలియజేశారు. గ్రామంలో ఉన్న పలుచోట్ల చెత్తను, మురికివాడలను శుభ్రం చేయించారు. రోడ్డుకు ఇరువైపులా చెత్తను తీసేసి బ్లీచింగ్ పౌడర్ చల్లమని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో మరియు డ్వాక్రా గ్రూప్ సభ్యులతో మరియు అంగనవాడి టీచర్లతో ప్రతిజ్ఞ చేయించారు. “వేయకు చెత్త చేయకూ రొచ్చు”లాంటి నినాదాలను చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సిరి బాబు మద్దిరేవుల సచివాలయ సిబ్బంది మరియు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘట్కేసర్ బిజెపి మున్సిపల్ అధ్యక్షునికి ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమం

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి**





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.18)జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వి.హనుమాన్ తన పదవీకాలం పూర్తిచేసుకొని 4 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు హనుమాన్ కి ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమం బంధన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా అధ్యక్షులు పి.విక్రమ్ రెడ్డి విచ్చేశారు.విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ ఈ 4 సంవత్సరాల పనితీరుతో అందరి మన్నలను పొందాడని మున్సిపాలిటీ పరిధిలో పార్టీని సంస్థాగతంగా పటిష్టపరచడానికి తన వంతు కృషి చేశాడని,తనకు ఇచ్చిన బాధ్యతను మంచిగా నిర్వహించి అందరి అభిమానాన్ని పొందాడని,ఈ సన్మానం పొందటానికి తను సంపూర్ణ అర్హత సాధించాడని, భగవంతుడు అతనికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ హనుమాన్ ఇంకా ఉన్నత పదవులను చేపట్టాలని అభిలషించారు.ఈ సందర్భంగా వి.హనుమాన్ మాట్లాడుతూ తను ఈ 4 సంవత్సరాలు పార్టీకి సేవ చేసే అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశాడు.మరియు ఈ 4 సంవత్సరాలు తనతో కలసి పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశాడు.తరువాత పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు హనుమాన్ ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మంగు రాధిక సభాధ్యక్షులుగా వ్యవహరించగ సీనియర్ నాయకులు గుండ్ల ఆంజనేయులు,కాలేరు రామోజీ,పల్లె మధు,శ్రీరాములు,మైపాల్ రెడ్డి,చలువాది ప్రవీణ్ రావు,సురేష్ నాయక్ ,సోమసాని రమేష్ వేదిక పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుండ్ల రామతీర్థ,సిద్ధరాజ్,మంగు శ్రీనివాస్,చలపతి చుక్కల రవిశంకర్ ,సంపత్ రెడ్డి,నరేష్ ముదిరాజ్ అంకం చందు,సాయి కృష్ణ,బొక్క రవీందర్ రెడ్డి లంబ పవన్,పల్లె శివ,చల్లక శ్రీధీర్,మాడిపడిగే ఆంజనేయులు,బెలిదే శ్రీను,మహిళా మోర్చా అధ్యక్షురాలు సుభాషిణి,యావ మోర్చా అధ్యక్షుడు విక్రాంత్ రెడ్డి,గిరిజన మోర్చా అధ్యక్షుడు బిక్కు నాయక్,దళిత మోర్చా అధ్యక్షుడు బద్దం హరికృష్ణ,ఓబీసీ మోర్చా అధ్యక్షుడు సాయి కుమార్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు మడిపడిగే రాజు,మైనార్టీ మోర్చా అధ్యక్షుడు రోహిత్ సింగ్ మరియు వివిధ మోర్చాల నాయకులు కొన్నే మాధవి,ఆశ,సుదర్శన్,సురేంద్ర,బిల్లా ప్రవీణ్, ఉదయ్, సుమిత్,బట్టి పవన్,సుధాకర్ రెడ్డి,సందీప్ రెడ్డి,బీగూడం పాండు,పల్లె ఆంజనేయులు, అభిమన్యు,పుష్ప,అజయ్,రెడ్డబోయిన ప్రవీణ్, శ్రీహరి, ఆనంద్,కరుణాకర్, భాను,సందీప్, రాము, చంద్రకాంత్ రెడ్డి, అభి, మణిదీప్, హర్షవర్ధన్, పవన్రాహుల్ మరియు బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు కలసి సుమారు 200 మంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాయచోటిని చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ**

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి.**

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**






రాయచోటి, జనసముద్రం న్యూస్ జనవరి 18:-రాయచోటి మున్సిపాలిటీని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్ది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ దివస్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, మన ఇంటిని మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా పెట్టుకోవడమే మనము సమాజానికి అందిస్తున్న సేవా అని అన్నారు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం జరుగుతోందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములైపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నేడు దేశం, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రదేశాలలో స్వచ్ఛత కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మన మున్సిపాలిటీ మరియు గ్రామపంచాయతీలలో ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో పరిశుభ్రత కార్యక్రమాలు ముమ్మరం చేయాలన్నారు. రాబోయే రోజులలో రాయచోటి పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్ది స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు మైదుకూరులో స్వచ్ఛతహి సేవా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని ఇందులో భాగంగా నేడు రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇకనుంచి నెలలో మూడవ శనివారం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, రహదారుల పక్కన, కాలువులు చెరువులు, కుంటలు వద్ద శ్రమదానం చేసి చెత్తాచెదారాలను తొలగించి పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలందరూ కూడా భాగస్వాములు కావాలన్నారు. నేడు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రదేశాలలో స్వచ్ఛత కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందన్నారు.రాబోయే రోజులలో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి అన్నమయ్య జిల్లాను చెత్త రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు.సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి లు. చీపురు చేత పట్టుకుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పరిసరాలను శుభ్రం చేశారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి నందు మానవహారం నిర్వహించి ప్రజలచే స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వాసు బాబు, ఆసుపత్రి వైద్యులు సిబ్బంది, వివిధ శాఖల జిల్లా అధికారులు, పారిశుద్ధ కార్మికులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ సేవాస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలి

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి**

రాయచోటి, జనసముద్రం న్యూస్ జనవరి 18:-తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కొనసాగించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్వర్గీయ ఎన్ టి రామారావు గారి 29 వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి మండల పరిధిలోని దిగువఅబ్బవరం గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్ టి రామారావు గారు గతంలో రాష్ట్రానికి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివన్నారు.నేడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గంలోని ఆరు మండలాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవాస్ఫూర్తిని ప్రతి కొనసాగించాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల పట్టణంలో ఘనంగా జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం

**పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి, టిడిపి నాయకులు, కార్యకర్తలు**





జన సముద్రం న్యూస్, జనవరి 18, మాచర్ల. పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ వర్ధంతి కార్యక్రమం లో మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తోపాటు మాచర్ల పట్టణ టీడీపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, టిడిపి నాయకులు యెనుముల కేశవరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జున రావు, మద్దిగపు వెంకట రామిరెడ్డి, మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు,నీటి సంఘం డిసి 4 అధ్యక్షులు పంగులూరి అంజయ్య, టీడీపి నాయకులు కజ్జం సైదయ్య, పల్నాడు జిల్లా బిసి సెల్ అధ్యక్షులు మున్నా రాంబాబు, మాచర్ల నియోజక వర్గ ఎస్.టీ సెల్ అధ్యక్షులు వజ్రం నాయక్, టిడిపి నాయకులు కొమెర అనంతారములు, జిల్లా తెలుగు యువత కార్యదర్శి కొమెర శివ, బండ్ల బ్రహ్మం , మంజుల మల్లిఖార్జున రావు మాచర్ల వాసు, షేక్ అన్వర్, షేక్ జాని, కంభంపాటి అనిల్, మాచర్ల బాబు, కంభంపాటి దానం బాబు, ఉప్పుతోళ్ళదుర్గారావు, బత్తుల కుమార్, కొమెర శ్రీను, కొమెర సాంబ, దేరంగుల దాసరయ్య, చల్లా వెంకటేశ్వర్లు, బత్తుల నీలం రాజు, బత్తుల లక్ష్మీనారాయణ, బత్తుల దుర్గారావు, వేముల బాలస్వామి పాల్గొని ఘనంగా నివాళులు అర్పించి ఆనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన బ్లడ్ బ్యాంక్ ప్రారంభ కార్యక్రమం లో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది.

# దర్భర్ పార్థివాదేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 18 లక్కీరెడ్డిపల్లి మండలం డిన్నపాడు గ్రామంకు చెందిన వైస్సార్సీపీ నాయకులు పఠాన్ దర్భర్ శనివారం మధ్యాహ్నం హార్ట్ స్టోక్ తో స్వర్గస్థులు అయినారు స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి వెంటనే సంఘటన స్థలంకు చేరుకొని ఆయన పార్దివాదేహాని సందర్శించి నివాళులు అర్పిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారి కుటుంబంకు అండగా ఉంటామని వారు అన్నారు.వారితో మాజీ ఎంపీపీ గడికోట ప్రభాకర్ రెడ్డి, దిన్నపాటి గజేంద్ర రెడ్డి, ప్రసాదరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, హబీబ్, మీరవాలి



తదితరులు పాల్గొన్నారు

# గ్రామలలో ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ –స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ముసలి రెడ్డి...





జనసముద్రం న్యూస్ జనవరి 18 ( పామిడి రూరల్ ) పామిడి మండల పరధి లో ఉన్నటువంటి పొగరురు, గజారాంపల్లి గ్రామ పంచాయతీలలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రదేశాలలో స్వచ్ఛతాహి కార్యక్రమాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేడు స్వచ్ఛతహి సేవా కార్యక్రమం నేడు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రదేశాలలో స్వచ్ఛత కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో టీడీపీ సీనియర్ నాయకులు పామిడి మండల కన్వీనర్ ముసలి రెడ్డి మరియు గ్రామ అధికారులు, పారిశుద్ధ కార్మికులు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యుగ పురుషుడు ఎన్టీఆర్ కు 29వ వర్ధంతి ఘన నివాళి

రామాపురం జనసముద్రం న్యూస్ జనవరి 18 స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి వర్ధంతి సందర్భంగా రామాపురం మండలం సర్కిల్లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మద్దిరేవుల రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి తెలుగు తమ్ములు అందరూ గణ నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి,పప్పిరెడ్డి సహదేవ రెడ్డి ,రామబసిరెడ్డి ,ఆగ్రో వెంకటరామిరెడ్డి గాలివీటి సురేంద్ర రెడ్డి, తుమ్మల ఓబ్లేస్ టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిలిండ్ల మహేష్ , ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ వెంకట రమణ,భవనం ,అంగడి సుబ్బారెడ్డి, సుద్దామల్ల ఆంజనేయులు రెడ్డి ,వెంకట రామి రెడ్డి,నీలకంటారావు పేట ఉపసర్పంచ్ మహబూబ్ బాషా,బొంకు రామి రెడ్డి,రాజా గోపాల్ రెడ్డి, కొత్తపల్లి వెంకటసుబ్బయ్య, చెరువు ముందరమల్లి లక్ష్మీ రెడ్డి



అన్నయ్య ,దేవదర్శన్ రెడ్డి ,కదిరెప్ప నాయుదు భగవాన్ రెడ్డి,వేణునాయుడు,జావీద్,పిలిండ్ల సుబ్బారాయుడు లక్షుమయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ సురేంద్ర, దేగల వెంకట సుబ్బయ్య,సాకే వెంకటరమణ, పుల గలమరి వెంకట సుబ్బయ్య, చిన్నప్ప,ప్రతాప్ మరియు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు

# మానవతా ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం




లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 18 లక్కిరెడ్డిపల్లె మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్‌లి కార్యక్రమంలో భాగంగా మానవతా అధ్యక్షుడు ఎస్ఎండి షఫీ నాయక్ ఆధ్వర్యంలో ఈ రోజు ఎండిఓ ఆఫీస్ మరియు ఎంఈఓ ఆఫీస్ ప్రాంగణంలో ఉన్న కంప చెట్లు, చెత్త చెదారం ను ప్రొక్లయిన్ సహాయం తో శుభ్రం చేయటం జరిగింది.

ఈ కార్యక్రమంలో మానవతా చైర్మన్ ఏఎస్ బాలసుబ్రమణ్యం , ఎంఈఓ 1 యమ్. చక్రి నాయక్ , ఎంఈఓ 2 వెంకట సుబ్బయ్య , మానవతా జిల్లా సభ్యులు ఆరె. శివయ్య, టీచర్.వెంకటేశ్వర్లు, సి అర్ పి రామ్ మోహన్,రామాంజనేయులుసర్పంచ్‌చెంద్రాయుడు,సభ్యులు-నాగరాజు, అహమ్మద్, చిన్నప్ప, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి మద్దిరేవుల సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ

లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ జనవరి 18 లక్కిరెడ్డిపల్లె మండలం మద్దిరేవుల గ్రామంలో ని కస్బా ఈడిగపల్లి నందు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం గ్రామ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో బ్లీచింగ్ సున్నం మిశ్రమం వెదజల్లి, ప్రజల్లో శుభ్రత పట్ల అవగాహన కల్పిస్తూ మానవ హారం, ర్యాలీ తో పాటు గ్రామ సచివాలయం సిబ్బంది ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రం చేసారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ అన్నారు. వ్యాధులు రాకుండా ఉండేందుకు పరిశుభ్రతే ప్రధానం అని వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పంచాయతీ కార్యదర్శి రజనీష్



రెడ్డి తెలిపారు. ఈ కార్యమంలో గ్రామ సచివాలయం సిబ్బందినందిని,లావణ్య,విజయకుమారి,శిరిబాబు, సిబ్బంది క్లాప్ మిత్రలు ప్రజలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలో దేవుని బొట్టు పేరుతో దందా ఒక నామానికి 10 రూపాయలు



జనసంద్రం న్యూస్( నంద్యాల జిల్లా)
శ్రీశైలం(18-1-2025

శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి అమ్మవార్ల దేవస్థానంలో మద్యపానం చేయించి వచ్చేటువంటి భక్తులకు దేవుని నామం అంటూ మధ్యమత్తులో వచ్చేటువంటి భక్తులకు ఇబ్బంది కలిగిస్తున్నారు రోడ్డుపైన విచ్చలవిడిగా తిరుగుతూ ఇబ్బంది కలిగిస్తున్నారు దేవస్థానం సిబ్బంది పోలీస్ అధికారులు వీళ్ళపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు

# మాచర్లలో ఘనంగా జరిగిన స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 29 వ వర్ధంతి వేడుకలు

**- ఆంధ్రుల ఆరాధ్య దైవం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుల స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి.**

**- పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన బ్లడ్ బ్యాంక్ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసి ఘన నివాళి అర్పించిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ..**





జనసముద్రం న్యూస్ మాచర్ల జనవరి 18. మాచర్ల పట్టణంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి. నందమూరి తారక రామారావు ఆంధ్రుల ఆరాధ్య దైవం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, సమాజమే దేవాలయం, ప్రజలే నా దేవుళ్ళు అని వెలుగెత్తి చాటి తెలుగు ప్రజల ఆత్మాభిమానాన్ని నిలబెట్టిన నాయకుడు, వారు చూపిన బాటలోనే అభివృద్ధి సంక్షేమం కొరకు ఈ కూటమి ప్రభుత్వం ఉంటుంది అని తెలిపారు.

నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు ఏర్పాటుచేసిన బ్లడ్ బ్యాంక్ కార్యక్రమాన్ని ప్రారంభించటం తో పాటు ఎమ్మెల్యే జూలకంటి రక్తదానం చేయడం జరిగింది.
అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పాలు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడెందుకు రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమంలో మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మాచర్లలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వం లో జరిగిన అవినీతి అక్రమాలపై ఆ పార్టీ నాయకులను నడిరోడ్డుపై నిలదీస్తామని హెచ్చరించారు. 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచినప్పుడు మీరు, మీ నాయకుడు జగన్ ఏ ప్యాలెస్ లో నిద్రపోయారంటూ విమర్శించారు. ఈ కార్యక్రమంలో జూలకంటి బ్రహ్మారెడ్డితో పాటు, మాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, టిడిపి నాయకులు యెనుముల కేశవరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జున రావు, మద్దిగపు వెంకట రామిరెడ్డి, మాచర్ల మున్సిపల్ చైర్మన్ పో లూరి నరసింహారావు, నీటి సంఘం డిసి 4 అధ్యక్షులు పంగులూరి అంజయ్య, టీడిపి నాయకులు కజ్జం సైదయ్య, పల్నాడు జిల్లా బిసి సెల్ అధ్యక్షులు మున్నా రాంబాబు, మాచర్ల నియోజక వర్గ ఎస్.టీ సెల్ అధ్యక్షులు వజ్రం నాయక్, టిడిపి నాయకులు కొమెర అనంతారములు జిల్లా తెలుగు యువత కార్యదర్శి కొమెర శివ, బండ్ల బ్రహ్మం, మంజుల మల్లిఖార్జున రావు, మాచర్ల వాసు, పేరువాల పుల్లారావు, షేక్ అన్వర్, షేక్ జాని, షేక్ మోసిన్, కంభంపాటి అనిల్ కుమార్, మాచర్ల బాబు, కంభంపాటి దానం బాబు, ఉప్పుతోళ్ళ దుర్గారావు, బత్తుల కుమార్, కొమెర శ్రీను, కొమెర సాంభ, దెరంగుల దాసరయ్య, చల్లా వెంకటేశ్వర్లు, బత్తుల నీలం రాజు, బత్తుల లక్ష్మీనారాయణ, బత్తుల దుర్గారావు, వేముల బాలస్వామి, పాల్గొని ఘన నివాళులు అర్పించి అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన బ్లడ్ బ్యాంక్ ప్రారంభ కార్యక్రమం లో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది.

# వాటర్ పైపు లీకుతో ఆ నీరు రోడ్డు మీదకు చేరి రోడ్లు అస్తవ్యస్తంగా తయారవుతున్నాయ

జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి. జనవరి. 18.

వాటర్ పైపు లీకుతో ఆ నీరు రోడ్డు మీదకు చేరి రోడ్లు అస్తవ్యస్తంగా తయారవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసిన గుడివాడ పట్టణ బిజెపి అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ .గుడివాడ పట్టణ స్థానిక బస్టాండ్ ఎదురు రోడ్లో గత రెండు రోజుల నుంచి వాటర్ పైపు లీక్ అయ్యి ఆ నీరు రోడ్ల మీదకు చేరి రోడ్లు గుంతల మయం కావడంతో ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుడివాడ పట్టణ బిజెపి అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ తెలియజేశారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరవనీయులు మన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గుడివాడ పట్నాన్ని ఎంతో అభివృద్ధి చేద్దామని చూస్తుంటే ప్రభుత్వాధికారులు నిమ్మకు నేనెత్తినట్టు వ్యవహరించడం చాలా దారుణమని రెండు రోజుల నుంచి బస్టాండ్ ఎదురు





రోడ్లో వాటర్ పైపు లీక్ అయ్యి రోడ్లమీద నీరు చేరడం వల్ల రోడ్లు అధ్వానంగా తయారై ప్రజల తీవ్ర ఇబ్బంది పడడంతో అక్కడ పట్టించుకునే అధికారుల లేకపోవడం చాలా దౌర్భాగ్యం అని ఆ నీరు మురుగునీరులతో కలిసి చేరడం వల్ల ప్రజల అనారోగ్యం పాలు అవుతారని ముందస్తు చర్యగా ఎద్దు ప్రాతపాదికంగా ఆ వాటర్ పైపును మరమ్మతులు చేయాలని కోరారు
ప్రజలు ప్రాణాలతో చెలగాటం ఆడద్దని మీరు తీసుకునే ప్రతి పైసా ప్రజలు కట్టే పన్ను రూపంలో వస్తుందని ప్రజలకి మీరు సేవ చేసుకోవాలని ప్రభుత్వ అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు

# యుగపురుషునికి వాడవాడలా గల్లి నుండి ఢిల్లీ వరకు ఘన నివాళి ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి. యనుముల మదనమోహన్

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 18 లక్కిరెడ్డిపల్లి టిడిపి కార్యాలయంలో తెలుగు తమ్ముల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. యనమల మదనమోహన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్య మంత్రివర్యులు స్వర్గయ ఎన్టీఆర్ గతంలో ఎన్నో సేవ కార్యక్రమాలు , అభివృద్ధి కార్యక్రమాలు చేశారని వాటిని ఎన్నిటికి మరలేమని తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతారని అంతేకాకుండా నిరుపేదలకు ఆహార భద్రత, కిలో రెండు రూపాయలు బియ్యము, ఆడవారికి ఆస్తిలో హక్కు, వికలాంగులకు వృద్ధులకు పింఛన్, మండలాల వ్యవస్థ అందించడంలోనూ, ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి చెరగని ముద్ర వేశారు అని తెలుగు భాషకు , తెలుగుజాతికి,తెలుగు సంస్కృతికి, ఎన్నో సేవలు అందించారని, తెలుగుజాతి గౌరవం కోసం ఢిల్లీలో గలాన్ని వినిపించిన మహనీయుడు ఎన్టీఆర్ అని యనమల మధున మోహన్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో



మాజీ ఏపీఐఐసి చైర్మన్ యర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, మాజీ ఎంపీటీసీ జయరాములు, దేవేందర్ రెడ్డి, కాకుళ్లారం సర్పంచ్ మల్ రెడ్డి, కావలి ఆంజనేయులు, గంటా వెంకటకృష్ణ కట్టమీద ఆంజనేయులు, సుంకర వెంకటరమణ, సుధీర్,సయ్యద్ మక్సూద్,డీలర్ అన్వర్, ముక్తర్ హమద్,, ఆదిమూల రామచంద్ర, ఆదిమూలం రెడ్డి శేఖర్,రౌతు శివ శంకర్ కాలవ ఆంజనేయులు, రవిశంకర్ రాయిల్, ఆర్కే హేమంత్, రాష్ట్ర బి. సి సాధికారిక సమితి ఉపాధ్యక్షులు రామాంజనేయులు, జనార్ధన్ రెడ్డి ,తెలుగుదేశం నాయకులు, మండిపల్లి అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

# శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో దాతల సహాయంతో 300 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం

జనసముద్రంన్యూస్, జనవరి 18, కారంపూడి.
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణమునందు గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో ఈ వారం దాతలుగా ఆక్కిశెట్టి గోపి సత్య కృష్ణ ధర్మపత్ని సౌందర్య, మిట్టపల్లి అమరేశ్వర రావు ధర్మపత్ని కళ్యాణి, అయినవోలు నరసింహారావు ధర్మపత్ని నాగమణి, గుండా వెంకట నరసింహారావు ధర్మపత్ని నాగ తులసమ్మ, కోరే రామాంజనేయులు ధర్మపత్ని నాగమణి, ఒకదాత సహాయంతో ఈరోజు 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ చేయడం జరిగినది. ఈ నారాయణ సేవ కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు, పంగులూరి చంద్రశేఖర్, పోలూరి భాస్కరరావు, కొమ్మూరి





కిషోర్, వెచ్చ వాసు, మహిళా కమిటీ సభ్యులు మాడిశెట్టి పుష్పలత, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, గుండా మల్లేశ్వరి, పల్లా పద్మ, కొల్లిపర వెంకట లక్ష్మీ కుమారి, గుండా ప్రసన్న,చింతా సుశీల, ఊటుకూరి వెంకాయమ్మ, మద్దు వర్ధిని, కరాలపాటి విజయలక్ష్మి, జక్కా నాగేశ్వరి, ఆతుకూరి లక్ష్మి,జక్కా శ్రీదేవి, వెంపటి వెంకటరావమ్మ, గుండా మహేశ్వరి, పోలూరి రాజ్యలక్ష్మి, ఏచూరి లక్ష్మి, గుండా మౌనిక, ఇమ్మడిశెట్టి నాగేశ్వరి, సూరే లక్ష్మి, కొల్లిపర ప్రత్యూష తదితరులు ఈ నారాయణ సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలుగు జాతి కీర్తి ప్రతిష్టలను దేశవ్యాప్తంగా విస్తరించిన మహనీయుడు, ఎన్టీ ఆర్ రామారావు అని చింతలపూడి నియోజకవర్గం ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ అన్నారు.

జనసముద్రం చింతలపూడి జనవరి.18

చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో ఎన్టీఆర్ రామారావు వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.

అనంతరం రెయిన్బో అధినేత శ్రీనివాస్ రెడ్డి తలపెట్టిన నా ఊరు నా సాయంని అందజేశారు.

అదేవిధంగా ఇటీవలే మరణించిన కార్యకర్తలు పిల్లలు వారి చదువులు నిమిత్తం, తాళ్లూరి చంద్రశేఖర్,రాజా తో ఆర్థిక సహాయం అందజేసేరు.

సమాజంమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు, అన్న సూక్తినిమొదటిసారిగాపరిచయంచేసినమానవతవాది .నిరుపేదల జీవితలలో వెలుగులు నింపిన, మహనీయుడు ఎన్టీఆర్.బడుగు బలహీన వర్గాల



వాడికి రాజ్యాధికారంలో భాగస్వామం కల్పించిన సమతవాది

స్త్రీలకు సాధికారతనిచ్చిన సంఘ సంస్కర్త సంక్షేమ అభివృద్ధి సుపరిపాలనలతో అధికారం అంటే పేదల



జీవితాలుమార్చేందుకువచ్చినఅవకాశం నిరూపించిన మహనీయులు ఎన్టీఆర్.ఎన్టీఆర్ ఆశించిన సమ సమాజాన్ని సాధించుకుందాం అని పిలుపు.

## స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మద్దిపాటి

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి)

ద్వారకాతిరుమల స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ దివస్ సర్వసభ్య సమావేశం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొని మండల పరిషత్ కార్యాలయ నందు మండల అధికారులు సిబ్బంది తో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ పై అవగాహన కల్పించి అందరితో ప్రతిజ్ఞ చేయించి మొక్కలను నాటారు.ముందుగా మండలంలోని పలు గ్రామాలలో నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.




అనంతరం ఆయన మండల పరిషత్ సభా ప్రాంగణంలో మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం మన పరిసరాల శుభ్రతను అశ్రద్ధ చేయడం వల్ల అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నామని ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత శుభ్రతతో పాటు వారి నివసించే పరిసరాలను మరియు పనిచేసే ప్రదేశాలలో కూడా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడానికి తమ వంతుగా కృషి చేయాలని తెలియజేశారు. రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక ప్రదేశంమరియుప్రముఖపుణ్యక్షేత్రమైనద్వారకాతిరు మల పట్టణంలో ప్రతి రోజు వేల సంఖ్యలో భక్తులు మరియు యాత్రికులు వస్తూ ఉంటారు.కనుక ఇక్కడ స్థానికులు పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ తీసుకొని గ్రామాన్ని మనమే శుభ్రంగా ఉంచుకునే బాధ్యతను తీసుకొని తద్వారా పరిశు భ్రమైన పుణ్యక్షేత్రం అని పేరు వచ్చే విధంగా అందరూ కృషి చేయాలని స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ముఖ్య ఉద్దేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిసరాలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడం మరియు మహాత్మా గాంధీ కలలు కన్న పరిశుభ్రమైన పల్లెలు పట్టణాలు శుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని రోడ్లపై చెత్త వేయకుండా చెత్తకుండీలలోనే వేసే విధంగా చూడాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మన పిల్లలు ప్రతిరోజు ఇంటిని అలాగే బడిని పరిశుభ్రంగా ఉంచుకొనే విధంగా తల్లిదండ్రులు చిన్నప్పటినుండి అలవాటు చేయాలి.ఈ ఆరోగ్యకర అలవాట్లు నేర్పించడం ద్వారా వారు సమాజంలో బాధ్యత కలిగిన వ్యక్తులుగా ఎదుగుతారని చెప్పడం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొండాడ మోహిని వెంకన్న బాబు, జడ్పిటిసి చిగురుపల్లి శామ్యూల్ , ద్వారకా తిరుమల గ్రామ పంచాయతీ సర్పంచ్ బొండాడ సావిత్రి,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు లంకా సత్యనారాయణ, పోలిన శ్రీను, వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, మండల బీసీ నాయకులు మట్టపర్తి రూపేష్ కుమార్ (బద్రి) మాజీ టిడిపిజడ్పిటిసి తనయుడు ఓం ప్రకాష్ , మాజీ టిడిపిఎంపీపీ తనయుడు ఏపూరికిషోర్ ,జనసేన పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కోట అంజనీ కుమార్ , బిజెపి టౌన్ ప్రెసిడెంట్ మెట్టపల్లి మాణిక్యాలరావు,మండలకూటమినేతలు,అధికారులు ,కూటమి కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్
## దొనకొండ లో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దొనకొండ జనవరి 18 జనసముద్రం న్యూస్ : మండల కేంద్రంలో అన్న నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి సందర్భంగా, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ తదుపరి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ....

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘనమైన నివాళులు అర్పించడం ద్వారా జాతి నిర్మాణానికి శ్రీకారం చుడదాం...

మహానటుడిగా, ప్రజానాయకుడిగా ఒకే జీవితంలో రెండు చరిత్రలు సృష్టించిన శకపురుషుడు ఎన్టీఆర్. ప్రజాహిత పాలనకు, సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా, తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా, జాతీయ రాజకీయాలకు సరికొత్త దిశా నిర్దేశం చేసిన ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులు అర్పిద్దాం. రాజకీయాల్లో మహిళల, బడుగు వర్గాల ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు, అట్టడుగు వర్గాలకు సంక్షేమాన్ని అందించేందుకు, మహిళలకు ఆస్తి హక్కు, బీసీలకు రిజర్వేషన్లు, రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలతో సమసమాజ స్థాపనకు బాటలు వేసిన ఎన్టీఆర్ ఆశయ సాధనకు మనందరం కృషిచేద్దాం.

ఆ దేవుడెలా ఉంటాడో తెలియని భారతీయులకు ఎన్టీఆర్ పోషించిన శ్రీరామ, శ్రీకృష్ణ, శ్రీనివాస, శివుడు, సత్యనారాయణ స్వామి వంటి పాత్రలే నిలువెత్తు సాక్ష్యాలుగా నిలిచాయి. పౌరాణిక, జానపదాల్లో అనితరసాధ్యంగా నటించిన ఎన్టీఆర్ సాంఘికాల్లోనూ, చారిత్రకాల్లోనూ తనదైన బాణీ పలికించారు. సినిమా రంగంలో ఎన్టీఆర్ సాధించిన అపూర్వ విజయాలకు, నభూతో నభవిష్యత్ అన్న చందాన సాగిన సక్సెస్‌కు కొదువే లేదు. ఆయన చిత్రాలు నెలకొల్పిన రికార్డులు ఈ నాటికీ చెక్కు చెదరకుండా ఉన్నాయంటేనే ఎన్టీఆర్ స్టార్ డమ్ ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు. అనేక విలక్షణమైన పాత్రలలో జీవించి, అలరించారు రామారావు.



ముఖ్యంగా పేదవాడి పక్షం నిలచి పోరాడే నాయకునిగా నటరత్న అభినయం సామాన్యులను ఇట్టే ఆకట్టుకుంది. దాంతో రామారావు తమకోసమే జన్మిచాడనీ ఎందరో భావించారు. తమ గుండె గుడిలో తనను ఆరాధిస్తున్న సామాన్యుల కోసం ఏదైనా చేయాలి అనే సత్సంకల్పంతోనే ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశం చేశారు. 1982 మార్చి 29న తన మాతృభాషను స్మరిస్తూ 'తెలుగుదేశం' పార్టీని నెలకొల్పారు ఎన్టీఆర్. కేవలం తొమ్మిది మాసాల వ్యవధిలో తెలుగునేలపై పర్యటించి, 1983 జనవరి 5న జరిగిన ఎన్నికల్లో విజయఢంకా మోగించారు. జనవరి 9వ తేదీన తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 1984 ఆగస్టులో ఎన్టీఆర్ పదవీచ్యుతిడిని చేసినప్పుడు, కేవలం మాసం రోజుల్లో ఆయనను మళ్ళీ ముఖ్యమంత్రిగా నిలపడంలో ప్రజలు సాగించిన పోరాటం ఓ చరిత్రగా నిలచింది. 1984లో తన ప్రాంతీయ పార్టీని జాతీయ పార్లమెంట్ లో ప్రతిపక్షంగా నిలిచేలా చేసిందీ ఎన్టీఆర్ కరిజ్మానే. వరుసగా 1983, 84, 85 సంవత్సరాలలో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఘనత కూడా రామారావు సొంతమే.1994లోప్రత్యర్థిపార్టీని ప్రతిపక్షహోదాకు కూడా అర్హత సాధించని విధంగా ఓడించిందీ ఎన్టీఆరే. ఇంతటి అపూర్వ విజయాలు సాధించిన ఎన్టీఆర్ తెలుగువారయినందుకు అందరూ గర్వించారు. అందుకే ఆయనను సదా స్మరించుకుంటూ ఉన్నారు. మనలాంటి యువ నాయకత్వానికి ఎన్టీఆర్ ఆదర్శం. ఆనాడు ఎన్టీఆర్ మంత్రివర్గంలో మా తాతగారు గొట్టిపాటి హనుమంతరావు గారు పనిచేయడం నాకు ఎంతో



గర్వంగా ఉంది ఈ ప్రాంతంలో మా గొట్టిపాటి వారి అభివృద్ధికి ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్టీ రామారావు గారి సహకారం ఈనాటికి కూడా మనం మరువలేము ఆయన స్ఫూర్తితో నేను గొట్టిపాటి వారసురాలుగా దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చి చూపిస్తానని మీ అందరికీ ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను.

క్రితం ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ సారధ్యంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి రాష్ట్రంగా ఈ ఏడు నెలల పాలనలోప్రజలుఎంతో ఆనందంగా పయనిస్తున్నారు అని చెప్పడానికి గర్వపడుతున్నాను. కూటమి ప్రభుత్వంలో ప్రజల అవసరాలు తీర్చడంతో పాటు స్వేచ్ఛగా ఆనందంగా జీవిస్తున్నారు. నిన్నటి సంక్రాంతిచూశారుమీరు మన దర్శి పట్టణంతోపాటు రాష్ట్రవ్యాప్తంగాఅభివృద్ధిసంక్రాంతిగాజరుపుకున్నాము ఇదే స్ఫూర్తితో దర్శి ప్రాంతంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు మీరందరూ సంపూర్ణ సహకారాన్ని అందించాలని అభివృద్ధిని ఆదరించాలని మరొక్కసారి మీ అందరిని కోరుకుంటూన్నాను.

ఈ కార్యక్రమం లో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వర రావు నియోజకవర్గ బి సి సెల్ అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు మరియు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పామిడి లో రేపటినుండి "అంకాళమ్మ, కుంటేమ్మ" వార్షిక తిరునాళ్ల మహోత్సవాళ్లు

జనసముద్రం న్యూస్ జనవరి 18 ( పామిడి )



పామిడి పట్టణంలోని కొండూరు రోడ్డు లో వెలిసిన అంకాళమ్మ, కుంటేమ్మ 17వ వార్షిక తిరునాళ్ల ఈ నెల 20నుండీ మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు పూజారి నాగన్న,ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. 20వతేది ఉదయం 7.30కు అభిషేక పూజలు, అనంతరం తీర్థ ప్రసాద వినియోగం, మధ్యాహ్నం అన్నదానం 3గంటల నుండీ అమ్మవార్ల గ్రామోత్సవం తిరునాళ్ల సందర్భంగా 21న ఉదయం విశేష అభిషేక పూజలు, అలంకరణ ప్రత్యేక పూజలు అనంతరం రాతి దూలం ఎద్దులచే లాగు పోటీలు పాలపల్ల విభాగంలో నిర్వహిస్తారు. వాటికి వరుసగా 30,20,15,10,5,3,వేల రూపాయలు నగదు బహుమానం అందిస్తారు. 22న న్యూ కేటగిరీ ఎద్దుల పందెం నిర్వహిస్తారు.రూపాయలు 50,40,30,20,10, 5వంతున వరుస స్థానాలకు నగదు బహుమతులు ఇస్తారు. రెండు రోజులు పాటు భక్తులకు మధ్యాహ్నం అన్నదాన ప్రసాదాలు ఉంటుందన్నారు

## ఎన్టీఆర్ సేవాస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలి



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 18

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కొనసాగించాలని రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్వర్గీయ ఎన్ టి రామారావు గారి 29 వ వర్ధంతి సందర్భంగా లక్కిరెడ్డిపల్లి మండల పరిధిలోని బ్రాహ్మణ ఎర్రగుడి గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షుడు తోపిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ....

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్ టి రామారావు గతంలో రాష్ట్రానికి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివన్నారు.

నేడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గంలోని ఆరు మండలాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవాస్ఫూర్తిని ప్రతి కొనసాగించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ముమ్మిరెడ్డి బాబుల్ రెడ్డి ఆరిఫ్ , పకీరయ్య, ఖాదర్ వలీ రమణ, లక్కిరెడ్డిపల్లె టిడిపి నాయకులు, గండిపల్లి అభిమానులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ టీవీ న్యూస్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





జనసముద్రంన్యూస్, జనవరి 18, వెల్దుర్తి.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు హెచ్ టీవీ న్యూస్ 2025నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హెచ్ టీవీ న్యూస్ ద్వారా అందిస్తున్న సేవలను ప్రశంసించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించి ప్రజలు మన్ననలు పొందాలన్నారు.

ఈ సందర్భంగా హెచ్ టి వి న్యూస్ అధినేత మెట్రో శ్యామ్ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్, జగ్జీవన్ రామ్ చర్మకారుల సంక్షేమ సంఘం మాచర్ల పట్టణం మాజీ అధ్యక్షులు కందుల రవికుమార్, కార్డ్స్ సంస్థ బాలబాట ఆర్ సి ఓ పేరుపోగు ప్రసాద్,టిడిపి సీనియర్ నాయకులు జూలకంటి రాఘవరెడ్డి, పాస్టర్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవ-ద్వారా పరిసరాల పరిశుభ్రత
## చీపురు పట్టి రోడ్ ను శుభ్రం చేసిన ఎమ్మెల్యే... రోషన్ కుమార్

జనసముద్రం చింతలపూడి జనవరి 18



శనివారం శాసనసభ్యులు స్వచ్ఛతాహిసేవా కార్యక్రమం లో భాగంగా పాత బస్టాండ్ సెంటర్లో స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ కన్న కలలను సాకారం చేయడం కోసం పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి, మనం ఆరోగ్యంగా ఉండాలిలి, దేశం ఆరోగ్యంగా ఉండాలి అనే ఒక సంకల్పంతో ప్రధాని మోడీ లిస్వచ్ఛ దివస్ ప్రతి మూడవ శనివారం జరపాలని సంకల్పించినట్లు అని పేర్కొన్నారు.

ఈ నినాదాన్ని మనం ప్రజల్లోనికి తీసుకు వెళుతూ ప్రజలందరినీ చైతన్యపరచాల్సిన బాధ్యత విద్యావంతులైన ప్రతి ఒక్కరిపై ఉంది. ఈనాడు మన ఇండ్లు శుభ్రంగా ఉంటే సరిపోదు.. మన ఇంటి పరిసరాలు కూడా శు భ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని విషయాన్ని గ్రహించాలి. మన పరిసరాలలో మురికి నీరు చెత్త చెదారం అపరిశుభ్ర పరిస్థితులు ఉంటే అక్కడికి చేరే ఈగలు దోమలు బ్యాక్టీరియా వైరస్ లు మనకు అంటు వ్యాధుల్ని కలగజేస్తున్నాయి. అవి రాకుండా ఉండాలంటే మనం పరిశుభ్రత పాటించాలి. మన తోటి వారికి కూడా తెలియజేయాలి..అనినాదంతోమనముందుకు సాగుదాం. అంతేకాకుండా మనతో సహజీవనం చేస్తూ మనల్ని ఆరోగ్యవంతంగా ఉంచడానికి కృషి చేసే పారిశుధ్య కార్మికులను గౌరవించుకోవడం వాళ్ళను సన్మానించడం మన కర్తవ్యం .వారిని ఆదరిద్దాం అని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పావని పట్టణ టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు

## స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రివర్యులునందమూరి తారక రామారావు 29వ.వర్ధంతి



(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లాగోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి)

ద్వారకాతిరుమల గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమం ద్వారకాతిరుమల కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ టీడీపీఅధ్యక్షులు నరం త్రిమూర్తులు, బిజెపి అధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు, జనసేన పార్టీ అధ్యక్షులు కోట అంజి బాబు ,గోపాలపురం నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు, ఇమ్మడి రత్నాజీ , మండల బీసీ నాయకుడు మట్టపర్తి రూపేష్ కుమార్, పాకనాటి శ్రీమన్నారాయణ, పెనుమాల రాములు గ్రామ కూటమి నాయకులు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram